నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర సూర్య
ఆదివారం 17-12-2023
పేజీలు7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

బీసీ సబ్‌ప్లాన్ నిధులు

'జగన్' దారి మళ్లించారు..

ఎలమంచిలి,డిసెంబర్ 13 మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రిగా జగన్ అది కారంలోకి వచ్చాక బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారని తెదేపా జాతీయ ప్రధాన కార్యాదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. ఉమ్మడి విశాఖ జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో 224వ రోజు యువగళం పాదయాత్ర కొనసా గుతోంది. పాదయాత్రలో భాగంగా అరబుపాలెంలో బీసీల నాయకులు, అనకాపలి ్లలోని బెల్లం తయారీదారులు, గంగాదేవిపేటలో రైతులతో లోకేశ్ సమావేశమయ్యారు.

బీసీలపై 26 వేల అక్రమ కేసులు పెట్టారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బీసీలపై జగన్ ప్రభుత్వం 26 వేల అక్రమ కేసులు పెట్టింది. మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు రక్షణ చట్టం తెస్తాం. ప్రభుత్వ పెద్దల అండతోనే రాష్ట్రంలో గంజాయి సాగు జోరుగా సాగుతోంది. తెదేపా-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే నల్ల బెల్లంపై ఆంక్షలు తొలగిస్తాం. చెరకు మిగతా 2లో

ఉత్తరాంధ్రకు తలమానికం భోగాపురం విమానాశ్రయం

-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్-ఉత్తరాంధ్ర నేతలతో కలిసి ఎయిర్ పోర్ట్ పనులు పరిశీలన-శరవేగంగా విమానాశ్రయ నిర్మాణ పనులు

విజయనగరం డిసెంబర్ 16,మేజర్‌న్యూస్: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు తలమానికమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా ఇంఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర నేతలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించారు. రన్‌వే, టెర్మినల్, అప్రోచ్ రోడ్డు తదితర నిర్మాణ పనుల ప్రగతి గురించి జిఎంఆర్ ప్రతినిధులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ, విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, 2025 డిసెంబరు నాటికి విమానాశ్రయం సిద్ధమవుతుందని చెప్పారు. ఎయిర్ పోర్టుకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డే విమానాశ్రయాన్ని మిగతా 2లో

20న పోలిపల్లిలో యువగళం ముగింపు సభ

లక్షలాది మందితో కూర్మన్నపాలెం నుంచి ర్యాలీ

ఎన్నికల శంఖారావం సభగా నిర్వహణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: ఈనెల 20న పోలిపల్లిలో జరిగే యువ గళం ముగింపు సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ఆరు లక్షల మంది హాజరు కానున్నట్టు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. యువగళం ముగింపు కార్యక్రమం విజయ వంతం చేసేందుకు ఉత్తరాంధ్ర టీడీపీ నేతలతో జిల్లా కార్యాలయంలో ఆయన శనివారం సమావేశమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. యువగళం ముగింపు సభను ఎన్నికలకు శంఖారావం పూరించే సభగా నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తు కోసం జరిగే సభని, దీనికి రాష్ట్ర నలు మూలల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటారన్నారు. ఆరోజు కూర్మన్న పాలెం నుంచి

భారీగా లక్షలాదిమంది ర్యాలీగా బయలుదేరి యువ గళంలో చేరుకుంటారని తెలిపారు. ఇందుకోసం 16 కమిటీలు వేశామన్నారు. సభకు 6 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చేనట్లేనని, మిగిలింది ఎన్నికల ప్రాసీజర్ అని అన్నారు. వైసీపీ అధిష్టానంపై ఆ పార్టీలో తిరుగుబాటు మొదలైందని తెలిపారు. త్వరలో మిగతా 2లో

స్టీల్ ప్లాంట్‌లో బొగ్గు కుంభకోణం!

సీబీఐతో విచారణ చేయిస్తే అసలు రంగు బయటపడుతుంది :సీపీఎం కార్యదర్శి జగ్గునాయుడు ఆరోపణ

విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్ : విశాఖ స్టీల్ ప్లాంట్ లో వందల కోట్ల బొగ్గు కుంభకోణంపై ప్రభుత్వం సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలి అని సి పీ ఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు . ఎల్లమ్మ తోట లో గల సి పీ ఎం కార్యాలయంలోఆయన శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్లాంట్ను నష్టాలు పాల్జేస్తూ అవినీతి చర్యలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వ చర్యలను ఖండించాలంటూ పిలుపునిచ్చారు. స్టీల్ ప్లాంట్లో వందల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందన్నారు. ఈ కుంభకోణంపై తక్షణం సిబిఐ చేత విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, త్వరలో సిబిఐ, విజిలెన్స్ అధికారులను కలిసి సిపిఎం ఫిర్యాదు చేస్తుందన్నారు. స్టీల్ ఉత్పత్తికి అవసరమైన కోకింగ్ కోల్ ను గతంలో అంతర్జాతీయంగా టెండర్స్ ద్వారా కొనుగోలు చేసేవారని, సెయిల్ కూడా ఈ పద్ధతినే అనుసరిస్తుందన్నారు. దీనికి స్వస్తి పలికి ఆల్స్ , మహింద్ర స్ట్రిప్స్ మరో రెండు కంపెనీలను తెరమీదకు తీసుకొచ్చారని, ఈ నాలుగు కంపెనీలు ఒక వ్యక్తికి చెందినవిగా ఆరోపించారు. ఈ బోగస్ కంపెనీల ద్వారా లక్షల టన్నుల నాసిరక కోకింగ్ కోట్ను అత్యధిక రేటుకు స్టీల్ ప్లాంట్ కొనుగోలు చేసారన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో వున్న కోకింగ్ కోల్ ధర కన్నా 30శాతం అధికంగా ధర చెల్లిస్తూ దిగుమతి చేసుకుంటున్నారని చెప్పారు. ఈ సంస్థలు సరఫరా చేస్తున్న కోకింగ్ కోల్ మొత్తం నాసిరకమైందని చెప్పారు. ప్లాంట్లో వున్న క్వాలిటీ కంట్రోల్ , మూడవ పార్టీ క్వాలిటీ కంట్రోల్ వారు ఈ సంస్థలు సరఫరా చేస్తున్న బొగ్గు అత్యంత నాసిరకమైందని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా ఆ బొగ్గును వినియోగించారని అందుకు పెద్ద ఎత్తున మొత్తాలు చేతులు మారాయన్నారు. సంభందిత అధికారులు ఈ నాసిరక బొగ్గు పై అథరైజేషన్ సంతకాలు పెట్టక పోయినా ఈకోల్ను ఉత్పత్తికి వినియోగించమని స్టీల్ ఉన్నతాధికారులు ఆదేశాలు

అంగన్వాడీలను మోసం చేసిన

వైసీపీ ప్రభుత్వం

ఐదవ రోజు సమ్మెకు మద్దతు తెలిపిన గొండు శంకర్

శ్రీకాకుళం, డిసెంబర్16 మేజర్‌న్యూస్ :వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత అంగనవాడీలు పరిస్థితి దయనీయంగా మారిందని పని భారం పెరిగింది తప్ప వారికి ఎటువంటి ఆర్థిక భరోసా కల్పించలేదని శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గొండు శంకర్ అన్నారు. గత నాలుగు రోజుల నుంచి వారి సమస్యల పరిష్కారానికి అంగన్వాడీ ఉద్యోగులు ధర్నాలు నిర్వహిస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, తెలుగుదేశం పార్టీ వారికి సంఘీభావం తెలుపుతుందని అన్నారు శ్రీకాకుళం పట్టణంలోని గుజరాతిపేట తోటవీధి, గార మండలం కొల్లివలస ఐసిడిఎస్ ప్రాజెక్టుల వద్ద అంగన్వాడీ కార్యకర్తలు ధర్నాల్లో శంకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలిపారు గత ఎన్నికల ముందు తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తానని అంగన్వాడీలకు మాయమాటలు చెప్పి ఇప్పుడు మాట చెప్పారని ఇప్పుడు రోజుకు ఒక మాట చెబుతూ వారిని ఉద్యోగ భద్రత లేకుండా చేశారని ధర్నా కార్యక్రమంలో వారిపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, అన్నారు. చంద్రబాబు నాయుడు మిగతా 2లో

అరకు పార్లమెంట్ సీటుపై టీడీపీ కన్ను

కొత్త ఎత్తుగడగా కిడారికి బాధ్యతలు -డి లిమిటేషన్ తర్వాత బోనీ కొట్టని వైనం -గెలుపే లక్ష్యంగా సరికొత్త రాజకీయ వ్యూహం

పార్వతీపురం, డిసెంబర్16, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో తాతలు నాడు నేతలు తిన్నాం మా మూతులు చూడండి అన్న మూస విధానానికి స్వస్తి పలకనుందా..? మారుతున్న రాజకీయ పరిణామాలు అధికార పార్టీ ఎత్తుగడలకు దీటుగా జవాబు చెప్పేందుకు అధిష్టానం సిద్ధం అవుతుందా.! అన్న ప్రశ్నలకు పార్టీ నేతల్లో అవుననే సమాధానం సర్వత్ర వినిపిస్తుంది. డి లిమిటేషన్ తర్వాత అరకు పార్లమెంట్ స్థానంగా పేరు మారిన తరువాత ఒకసారి కూడా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నియోజకవర్గం నుండి విజయం సాధించలేక పోయింది.గతంలో పార్వతీపురం పార్లమెంటుగా ఉన్నప్పుడు కేవలం రెండు మారులు మాత్రమే దేశం పార్టీ తమ అభ్యర్థులను గెలిపించుకోగలిగింది. 1989 లో శత్రు చర్ల విజయరామరాజు, 2004లో డాక్టర్ డి వి జి శంకర్రావు ఆ పార్టీ తరపున ఎంపీలుగా గెలుపొందిన విషయం తెలిసిందే. పార్లమెంట్ స్థానం నుండి అత్యధిక సార్లు కాంగ్రెస్

అభ్యర్థులు గెలుపొందగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ఆ పార్టీకి చెందిన రిట్టపల్లి గీత (2014), గొడ్డేటి మాధవి (2019) ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించడం తెలిసిందే. ఇంతవరకు చోటు చేసుకున్న రాజకీయ సమీకరణాలు పార్టీల ప్రభావాన్ని గమనంలోకి తీసుకుంటే అత్యధికంగా పాడేరు డివిజన్ నుండి అభ్యర్థులు గెలుపు బావుట ఎగరవేయడం అర్థమవుతుంది. ఈ పరిణామాన్ని ఆలస్యంగా అర్థం చేసుకున్న తెలుగుదేశం పార్టీ పెద్దలు ఈసారి ఎలాగైనా సీటు దక్కించుకోవాలన్న ఆలోచనతోవ్యూహాలను కొత్త పంతాలో తీసుకు వెళుతున్నారని పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఇంతవరకు పార్వతీపురం ప్రాంతానికి టీడీపీ తరఫున పార్లమెంట్ సీటును ఆశిస్తూ ఉన్న పాతతరం వ్యక్తుల హవాకు మసక బారిన విషయాన్ని గ్రహించిన నేతలు కొత్త రక్తం మిగతా 2లో

అనకాపల్లి ఎస్పీ కు డీజీపీ'స్ కమాండేషన్ గోల్డ్ డెస్క్ మెడల్

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్బీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఐపీఎస్ చేతుల మీదుగా డీజీపీ'స్ కమాండేషన్ గోల్డ్ డెస్క్ మెడల్ ను అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్ శనివారం అందుకున్నారు. 2022 సంవత్సరంలో జిల్లాలో దిశ, బెస్ట్ కన్విక్షన్ పోలీసింగ్, ముఖ్యమైన కేసులకు సంబంధించి దర్యాప్తు, కోర్టు షెడ్యూల్ మేరకు ట్రైల్ జరిపించి, స్వయంగా కేసు పురోగతి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా తీసుకున్న చర్యలకు, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, జిల్లాలో నాటుసార, గంజాయి కట్టడి మిగతా 2లో

అక్రమాల కోసమే పార్టీ ఫిరాయించిన 'కలమట'

-నిర్వాసితుల జుత్తు పట్టి ఈడ్చికెళ్లి గ్రామాలు ఖాళీ చేయించిన దేశం నేతలు

-ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపే సమావేశంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, డిశంబర్16, మేజర్‌న్యూస్: పాతపట్నంనియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పై వైసీపీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణ అక్రమాలు కోసమే పార్టీ ఫిరాయించారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న అదనపు పరిహారం నిర్వాసితుల బ్యాంక్ ఖాతాలకు ప్రభుత్వం రెండు రోజుల నుండి ప్రభుత్వం జామచేసింది. ఈ సందర్భంగా మెట్టూరు లో నిర్వాసితులు ఏర్పాటు చేసిన కృతజ్ఞతా సమావేశం కలమటపైఈ వ్యాఖ్యలు ఎమ్మెల్యే శాంతి చేశారు.తెలుగు దేశం ప్రభుత్వంలో నిర్వాసితుల కు అన్యాయం జరిగిందన్నారు. ఎటు వంటి కనికరం లేకుండా మహిళలజుత్తు పట్టుకొని ఈడ్చుకెళ్లి, మగవారి తలలు లాటిల తో పగులగొట్టి నిర్వాసీత గ్రామాలు బలవంతం గా దేశం ప్రభుత్వం కాళీ చేసిందని ఆమె అన్నారు.ఎటువంటి అక్రమాలులేకుండా అదనపు పరిహారం నిర్వశితుల బ్యాంక్ఏకౌంట్ల లో బటన్ నొక్కి వేస్తే, తెలుగుదేశం ప్రభుత్వంహయాంలో నిర్వాసితుల ప్యాకేజిల చెల్లింపులోఅక్రమాలకు పాల్పడ్డా రని ఆమె ఆరోపించింది. వైసీపీమద్దత్తు తో గెలుపొందిన కలమట వెంకటరమణనిర్వాసితుల ప్యాకేజీలలో అక్రమాల కోసమే పార్టీ పిరాయించారని ఆమె దుయ్యబట్టారు.అప్పట్లో నిర్వాసితులకు జరిగిన అన్యాయం గూర్చి చలించినజగన్ అధికారం లోనికి వచ్చిన తర్వాత 216.71 కోట్ల రూపాయలు ఎటువంటి మిగతా 2లో

గుంతల్లో రోడ్డు వెదుక్కోవడమే జలగన్న జమానాలో వెరైటీ!!

సైకో పోవాలి... సైకిల్ రావాలి?!

విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: సాధారణంగా దేశంలో ఎక్కడైనా రోడ్లపై గుంతలు కామన్. అయితే జలగన్నజమానాలో గుంతల్లో అక్కడక్కడ మాత్రమే రోడ్డు కన్పించడం వెరైటీ. ఇది యలమంచిలి నియోజకవర్గం తిమ్మరాజుపేట ప్రధాన రహదారి. రహదారి పొడవునా భారీగోతులతో నిండిపోయి రోడ్డు ఎక్కడుందా అని వెదుక్కునే పరిస్థితి నెలకొంది. ఇటీవల పొరుగు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ రోడ్డు అయితే మిగతా 2లో

జాతీయ స్థాయి పోటీలకు

గిరిజన విద్యార్థుల ఎంపిక

ఐటీడీఏ పీఓ కల్పనా కుమారి

2 లో

ఉత్తరాంధ్రకు తలమానికం భోగాపురం విమానాశ్రయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సుమారు 2203 ఎకరాలను జిఎంఆర్ సంస్థకు అప్పగించడం జరిగిందని, 3.8 కిలో మీటర్ల రన్‌వేతో, సుమారు రూ.4,750 కోట్లతో నిర్మించడం జరుగుతోందని తెలిపారు. సుమారు 23 కిలోమీటర్ల ప్రహరీగోడలో ఇప్పటికే దాదాపు 16 కిలోమీటర్లు పూర్తి అయ్యిందని చెప్పారు. ఎయిర్ పోర్టు గురించి, అభివృద్ధి గురించి ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, జరుగుతున్న అభివృద్ధి పనులను చూడాలని సూచించారు. కేవలం 18 నెలల్లోనే రామాయపట్నం పూర్తి చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సుమారు రూ.500 కోట్లతో బందరు పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా మూలపేట పనులు కూడా ఎంతో వేగంగా జరుగుతున్నాయని తెలిపారు ఉద్దానం ప్రజలు దశాబ్దాలపాటు ఎదుర్కొంటున్న కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపించిన ఘనత జగన్ మోహనరెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఇవన్నీ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. విజయనగరం జిల్లాలో భోగాపురం ఎయిర్‌పోర్టు, ప్రభుత్వ వైద్య కళాశాల, పార్వతీపురం మన్యం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, వైద్య కళాశాల, కురుపాం ఇంజనీరింగ్ కాలేజ్, శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, విశాఖలో బీచ్ కారిడార్, డేటా సెంటర్, త్వరలో ఏర్పాటు కానున్న ఇంటర్నేషనల్ స్కూల్ తదితర అభివృద్ధి పనులను ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ప్రాంతంలో ఇంత అభివృద్ధి ఎన్నడూ జరగలేదని మంత్రి గుడివాడ తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదం చేసే భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని చెప్పారు.

అన్ని అనుమతులు తీసుకొని, భూసేకరణ పూర్తి చేసిన తరువాతే ఈ ఏడాది మే 3 న ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఎయిర్‌పోర్టుకు భూమి పూజ చేశారని చెప్పారు. అలాగే నిర్వాసితులకు పూర్తిగా న్యాయం చేశారని, వారికి పునరావాం కల్పించారని తెలిపారు. 36 నెలల్లో ఎయిర్‌పోర్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అంతకుముందే పూర్తి అయ్యే అవకాశం ఉందని చెప్పారు. నిర్మాణానికి అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. దీని నిర్మాణం పూర్తి అయితే విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో ఎంతో అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డికి ఉత్తరాంధ్ర రుణపడి ఉంటుందని శ్రీనివాసరావు అన్నారు. వైకాపా ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి అయితే ఈప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. దీనివల్ల సుమారు 10 వేలమందికి ప్రత్యక్షంగా, వేలాదిమందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఈ పర్యటనలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపిలు బెల్లాన చంద్రశేఖర్, ఎంవివి సత్యనారాయణ, ఎంఎల్ఏలు బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, అలజంగి జోగారావు, కంబాల జోగులు, కళావతి, ధర్మాన కృష్ణదాసు, తిప్పల నాగిరెడ్డి, అదీప్‌రాజ్, ఉమాశంకర్ గణేష్, గొల్ల బాబూరావు, అనకాపల్లి, విశాఖ పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, కోలా గురువులు, నెడ్‌క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, శ్రీకాకుళం జెడ్పీ వైస్ ఛైర్మన్ సిరిపురపు జగన్‌మోహనరావు తదితర నాయకులు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డిఓ ఎంవి సూర్యకళ, తాశిల్దార్ సిహెచ్ బంగార్రాజు, ఇతర అధికారులు, జిఎంఆర్ ప్రతినిధులు రామరాజు, కోటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు

'జగన్' దారి మళ్లించారు..!

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు ప్రభుత్వం తరపున సహకారం అందించి ఆదుకుంటాం. వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షభంలో కూరుకుపోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ కాల్వల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారు. అధికారంలోకి రాగానే శారద కాల్వ పూడిక తీయిస్తాం. కాల్వలో నీరు కలుషితం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం" అని చెప్పారు.

మంత్రుల వ్యాఖ్యలు దుర్మార్గం

మునగపాకలో అంగన్వాడీల శిబిరానికి వెళ్లిన లోకేశ్.. అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "బెదిరింపు వ్యాఖ్యలు జగన్ నియంతృత్వ పోకడలకు నిదర్శనం. వాలంటీర్లతో నడిపించుకుంటామని మంత్రులు చెప్పడం దుర్మార్గం. అంగన్వాడీలకు జగన్ (%ూ జీుుగ్రుఅ%) ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. అంగన్వాడీల న్యాయ పోరాటానికి తెదేపా అండగా ఉంటుంది" అని లోకేశ్ భరోసా ఇచ్చారు.

20న పోలిపల్లిలో యువగళం ముగింపు సభ

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు-పవన్ కల్యాణ్ కలయికతో సభ జరగనుందని, ఆ సభలో మ్యానిఫెస్టో ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ, చిన రాజప్ప, కళా వెంకట్రావు, దేవినేని ఉమా, గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి, గణబాబు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గండి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి ఎస్పీ కు డీజీపీ'స్ కమాండేషన్ గోల్డ్ డెస్క్ మెడల్

(మొదటి పేజీ తరువాయి)

చెయ్యడానికి, శాంతిభద్రతల పరిరక్షణలో తీసుకున్న చర్యలకు గాను మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేంద్రనాథ్ రెడ్డి ఐపీఎస్ చేతుల మీదుగా ఈ అవార్డును ను అందుకున్నారు. అదే విధంగా అనకాపల్లి జిల్లా ఆర్మ్ రిజర్వ్ లో పీ.ఎస్.ఓ లుగా విధులు నిర్వహించే పి.శ్రీను ఏ.ఆర్ పి.సి2380, టి.కాళిదాసు ఏ.ఆర్ పి.సి 2367, అనకాపల్లి జిల్లా ఐటీ కోర్ యూనిట్ పిసి 476 ఆర్.రాంబాబు లకు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా సిల్వర్ మేడల్ ను అందుకున్నారు.

అంగన్వాడీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అంగన్వాడి జీతాలు పెరిగేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని రాబోయే ఎన్నికల్లో అంగన్వాడీ కార్యకర్తలు ఉద్యోగులు తగిన బుద్ధి చెప్తారని మళ్ళీ వీరి ఉద్యోగ భద్రత కల్పించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని తెలిపారు అంగన్వాడీ కార్యకర్తలు ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావం తెలుపుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మి రాజ్యం, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ బోల్ల నాగేంద్ర యాదవ్, మాజీ ఏఎంసి చైర్మన్ ముకల్ల శ్రీను, సానివాడ సర్పంచ్ రుప్ప రమణ మూర్తి, మాజీ పిహెచ్సి అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగాపు ప్రభాకర్ రావు, ఖైరి మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు, రావుల గాంధీ, సనగల సతీష్, పాల్గొన్నారు.

అరకు పార్లమెంట్ సీటుపై టిడిపి కన్ను

(మొదటి పేజీ తరువాయి)

నాయకులను బరిలో ఉంచి ఎలాగైనా గెలిపించుకోవాలన్నా సమాలోచనలు ఫలితంగానే అరకు పార్లమెంట్ టిడిపి అధ్యక్షునిగా కిడారి శ్రావణ్ కుమార్ నియామకం జరిగినట్లు పార్టీ అంతర్గత విశ్లేషణ. ఇకపోతే దివంగత మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మావోయిస్టుల దాడిలో దారుణంగా మరణించిన తర్వాత ఆయన కుమారుడు విద్యాదికుడు శ్రావణ్ కుమార్ ను గత తెలుగుదేశం ప్రభుత్వంలో అరకు స్థానం నుండి ఎమ్మెల్యేగా నియమించి తర్వాత మంత్రి పదవి కూడా కట్టబెట్టి గౌరవించింది. సమకాలీన రాజకీయ వ్యూహంలో భాగంగా శ్రావణ్ కుమార్ కు అవకాశం ఇవ్వడంతో పార్వతీపురం డివిజన్ నుండి ఎలాగు ఎంపీ స్థానం నుండి పోటీ చేసేందుకు నేతల ఆసక్తి చూపకపోవడంతో పాడేరు ప్రాంతానికి ఈ ఛాన్స్ కల్పించి అధికారపక్ష వైఎస్ఆర్సిపిని దీటుగా ఎదుర్కొనే విధంగా ప్రత్యమ్నాయాన్ని చూసినట్లయితే చర్చ సాగుతోంది. అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో పాలకొండ, కురుపాం ,పార్వతీపురం, సాలూరు, అరకు వ్యాలీ, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాలలో పార్వతీపురం ఎస్సీ కాగా మిగిలిన ఆరు నియోజకవర్గాలు ఎస్టీ రిజర్వుడ్ గా ఉన్నాయి. పార్లమెంటు పరిధిలో దాదాపు 15 లక్షల కు పైగా ఓటర్లు ఉన్నారు. కిడారి శ్రావణ్ కుమార్ విద్యాధికుడు యువకుడు కావడంతో రాష్ట్రంలోనే విస్తీర్ణంలో పెద్దదైన అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పార్టీ వాదనను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి అధికార పక్ష హవాను అడ్డుకట్టవేయగలరన్న నమ్మకంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు ఏడు అసెంబ్లీనియోజకవర్గాల్లో అధికార వైసిపి అధికారంలో ఉండగా శ్రావణ్ కుమార్ నియామకంతో నియోజకవర్గాల్లో కూడా కార్యకర్తల్లోనూ పార్టీ నేతల్లో ఎంతో కొంత జోష్ పెరిగి తమ ఖాతాలోకి చేరుతాయి అన్న నమ్మకంతో అధినాయకత్వం ఈ దిశలో ఆలోచించినట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఏది ఏమైనా పార్టీ నిర్ణయం ఏ మేరకు సఫలీకృతం అవుతుందో శ్రావణ్ కుమార్ ఎంతవరకు అందర్నీ కలుపుకొని ముందుకు పోయి పార్టీ జెండా ఎగరవేస్తారో వేచి చూడాల్సిందే.

గుంతల్లో రోడ్డు వెదుక్కోవడమే జలగన్న జమానాలో వెరైటీ!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణా, సింగిల్ రోడ్డు ఉంటే ఎపి అని ఎగతాళి చేసినా సైకో సిఎం జగన్ కు సిగ్గూ,లజ్జలేదు. అస్తవ్యస్తమైన పాలనతో 12లక్షలకోట్ల అప్పుతో ఖజానా ఖాళీచేసి రోజువారీ ఖర్చులకు కూడా వెదుక్కునే పరిస్థితి తెచ్చాడు. ఈ దివాలాకోరు ముఖ్యమంత్రి మొఖం చూసి కాంట్రాక్టర్లు పరారవుతున్నారు. అందుకే యావత్ ఆంధ్రపదేశ్ నోట ఇప్పుడు వస్తున్న మాట సైకో పోవాలి... సైకిల్ రావాలి?!

స్టీల్ ప్లాంట్‌లో బొగ్గు కుంభకోణం!

(మొదటి పేజీ తరువాయి)

నాసిరకంగా బొగ్గుకు అతి తక్కువ రేటుకు స్టీల్ ను యాజమాన్యం ఈ సంస్థలకు ఇస్తుందని దుయ్యబట్టారు. ఈ సంస్థలు తిరిగి ఇదే స్టీలును మళ్లీ స్టీల్ ఏజెన్సీలకు అమ్ముతున్నదని దుయ్యబట్టారు. దీని ద్వారా స్టీల్ ప్లాంట్ కు భారీగా నష్టం జరుగుతుందన్నారు. అంతేగాక స్టీల్ ఎజెన్సీలు కూడా భారీగా నష్టపోతున్నాయని చెప్పారు. ఈ నాసిరక బొగ్గు వినియోగించడం వల్ల ప్లాంట్‌లోని మిషనరీలు కూడా పాడైపోతున్నాయన్నారు. వందల కోట్లు కుంభకోణంలో కేంద్ర ఉక్కు శాఖా మంత్రి, స్టీల్ ప్లాంట్ సిఎండి వంటి పెద్దల పాత్ర కూడా వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని మొత్తం కుంభకోణంపై సిబిఐతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ అక్రమాల కోసం ప్లాంట్ ప్రారంభం నుండి డైరెక్టర్ కమర్షియల్ ఆధ్వర్యంలో నిర్వహస్తున్న మెటీరియల్ మేనేజ్మెంట్ డిపార్టుమెంటును డైరెక్టర్ కమర్షియల్ నుంచి తొలగించి డైరెక్టర్ ఆపరేషన్స్ ఆ భాధ్యత కేటాయించి భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. గత రెండేళ్ల నుంచి 30లక్షల టన్నులు స్టీల్ ఉత్పత్తి చేసే బిఎఫ్ -3 ను మూసేయడంవల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తు చేశారు. తద్వారా ఉత్పత్తి వ్యయంవిపరీతంగా పెరిగి, భారీగా నష్టాలు పెరుగుతున్నాయన్నారు. ఎన్ఎండిసి నుంచి ఏడాదికి వంద లక్షల టన్నులు ఐరెన్ ఓర్ విశాఖ స్టీల్ ప్లాంటుకు సరఫరా జరగాలి కానీ ఈ ఏడాది కేవలం 40లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందన్నారు. స్టీల్ ప్లాంట్కు ఇవ్వాల్సిన ఐరెన్ ఓర్ ని జిందాల్ వంటి ప్రైవేట్ సంస్థలకు అమ్ముకుంటూ విశాఖస్టీల్ ప్లాంట్ను దెబ్బతీస్తున్నారన్నారు. ఇప్పుడు ఏకంగా బ్లాస ఫర్నీస్ ను జిందాల్ సంస్థకు కట్టబెట్టేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపన్నింది. ప్లాంట్ విస్తరణ కోసం ఉన్న 8వేల ఎకరాల భూమిని కూడా తన అనుయాయులకు కట్టబెట్టడానికి బిజెపి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తున్నది. ఈ చర్యలన్నింటిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. స్టీల్ ప్లాంట్ను ఆర్థికంగా దెబ్బతీసి అమ్మేకుట్రలను మోడీ ప్రభుత్వం వెంటనే నిలుపుచేసి సంస్థ పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచే విధంగా అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సి పి ఎం కార్యదర్శివర్గ సభ్యుడుఆర్. కె. ఎస్. వి. కుమార్, 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు పాల్గొన్నారు.

అక్రమాల కోసమే పార్టీ ఫిరాయించిన "కలమట"

(మొదటి పేజీ తరువాయి)

అక్రమాలు లేకుండా అదనపు పరిహారం పరిహారం బ్యాంకు లలో బటన్‌నొక్కి వేశారని ఆమెఅన్నారు. శనివారం మెట్టూరుగూనభద్ర ఆర్ ఆర్ కాలనీ గూనభద్ర నిర్వాసితగ్రామాల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కృతజ్ఞతాసమావేశాలు నిర్వహించి ముఖ్యమంత్రి చిత్ర పటాలకు పాలాషేకం చేశారు. కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ సి హెచ్ సూర్యనారాయణ ,వైసీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి మతం పూర్ణ, జె సి యస్ మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, యల్తిరుపతిరావు, తిర్లంగి కృష్ణమోహన్, పెదకోట సాదుబాబు, సర్పంచ్ ధర్మారావు ,సొంట్యాన తమ్మినాయుడు, పిన్నింటి శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు గిరిజన విద్యార్థుల ఎంపిక

సీతంపేట,డిసెంబర్16(మేజర్‌న్యూస్)జాతీయ స్థాయి పోటీలకు సీతంపేట బాలుర గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జావెలిన్ త్రో విభాగంలో బిడ్డిక దినేష్ గోల్డ్ మెడల్ సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదే విధంగా ట్రిపుల్ జంప్ విభాగంలో ఊయక భద్ర సిల్వర్ మెడల్ సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 24 వ తేదీన మహారాష్ట్రలోని చంద్రపూర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతారు.వీరిని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అభినందించారు. జాతీయ స్థాయి పోటీలకు అవసరమయ్యే సహకారం అందిస్తామని అన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. వీరితో పాటు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న పలువురు క్రీడాకారులను పీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, డీడీ మంగవేణి, ఐటిడిఎ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం, బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణరావు, పీడీ లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి శీల మహిళా సంఘం అర్ధ శతాబ్ది ఉత్సవాలు

విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: ప్రగతిశీల మహిళా సంఘం అర్ధ శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమైందని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మి ప్రకటించారు. ఈ మేరకు శనివారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో అర్ధ శతాబ్ద వార్షికోత్సవాల లోగో ఆవిష్కరణ చేశారు. 50 సంవత్సర ఉత్స వాల లోగోని ప్రధాన కార్యదర్శి యం. లక్ష్మి ప్రధాన కార్యదర్శి, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు వినియోగదారులం దరికి కందిపప్పు సరఫరా చేయాలి

- తహసిల్దార్ కువినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు

- మండల టిడిపి కన్వీనర్ మధు



గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: రేషన్ కార్డుల విని యోగదారులం దరికీ పూర్తిస్థా యిలో కందిపప్పు అందజే యాలని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అక్కేన మధుసూ దనరావు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు శనివా రం మండల తహసిల్దార్ కు వినతి పత్రమును అందజే శారు.కార్డుకి రేషన్ బియ్యంతో పాటు కందిపప్పు కూడాసబ్సిడీ ధరకు పంపిణీ చేస్తామని అటుప్ర భుత్వం ఇటుఅధి కారులు ప్రకటనలు గుప్పిస్తు న్నారన్నారు.అయిన ప్పటికీ క్షేత్రస్థా యిలో మాత్రం అమలు కాలేదని తహసిల్దార్ కు అంద జేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో కందిపప్పు సగం కార్డులకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. గత సంవత్సరం కాలంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బియ్యం తప్ప, రాష్ట్రప్రభుత్వం కిలో రూపాయి బియ్యంపథ కాన్ని రద్దుచేసిందని విమర్శించారు. ప్రతికార్డుకి కంది పప్పు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు వినియోగ దారులం దరికీ కందిపప్పు అందేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునా యు డు, మరడాన తవిటినా యుడు, పెద్దింటి పూర్ణచంద్ర రావు,ఎడ్ల శ్రీనివాసరావు, కోట భరత్ కుమార్, నెల్లి గోవింద రావు, బంకపల్లి రామారావు, చొక్కాపు దామోదరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాల్తేరు గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

పాయకరావుపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో శనివారం రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దేవవరపు సూర్య చక్రం,జడ్పిటిసి లంకా సూర్యనారాయణ,మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ గుటూరు శ్రీను,సర్పంచ్ గోసల కృష్ణ,ఎంపీటీసీ ఇసరపు సత్యనారాయణ,పాయకరావుపేట నియోజవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ,ఎంపీపీ స్కూల్ చైర్మన్ దేవవరపు వాసు,జడ్పీ హైస్కూల్ చైర్మన్ గోనెల సత్తిబాబు,అనిశెట్టి వెంకట సూరి,వైసిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు యానిమేటర్ల సంఘీభావం

దుంబ్రిగుడ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్మికులు చేపడుతున్న సమ్మె ఐదవ రోజుకు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక మండలంలోని యానిమేటర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి బాలకృష్ణ శనివారం ఆందోళనలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. గత ఎన్నికల ముందు అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఇచ్చిన హామీలను అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసంగం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే కొండమ్మ, కే సత్యవతి, జి పవిత్ర మండలంలోని అంగన్వాడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గూనపాలెం మేదర వీధి లో ఘనంగా యూత్ క్రిస్మస్ వేడుకలు

శ్రీకాకుళం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం టౌన్ లిటిల్ ఫ్లాక్ ప్రేయ ర్ హోమ్ వారి 'యూత్ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి గూనపాలెం మేధర వీధి శ్రీకాకుళం పట్టణంలో ఏర్పాటు చేసిన యూత్ క్రిస్మస్ వేడుకలకు దైవజనులు పాస్టర్ పి. ఐజాక్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. వాక్యోపదేశకులు మచిలీపట్నం నుండి విచ్చేసిన రెవరెండ్ యోనా బాబు యువత క్రీస్తు మార్గంలో నడవాలన్నారు. వాయిస్ ఆఫ్ లాంబ్ చర్చ్, గాజువాక నుండి విచ్చేసిన సిస్టర్ సి.హెచ్. థెరీసా క్యాండిల్ లైట్ సర్వీసు ప్రారంభించారు. డివిజనల్ పౌర సంబంధాల అధికారి నత్తల రాజు క్రిస్మస్ కేక్ కటింగ్ చేసి వేడుకలను ప్రారంభించారు. అంతకు ముందు పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల నుండి విచ్చేసిన పాస్టర్లు కె. దానియేలు, దేవరాజు పాల్, రెవరెండ్ డివిజన్ రాజు, సిహెచ్ ప్రేం కుమార్, ప్రకాష్, సంఘ సభ్యులు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

టెక్నోక్రాట్స్ అసోసియేషన్ కోశాధికారిగా దేవవరపు రాజబాబు ఎన్నిక

పాయకరావుపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: బాలానగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ టెక్నోక్రాట్స్ అసోసియేషన్ కీ శనివారం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలలో ప్రముఖ పారిశ్రామికవేత్త పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన దేవవరపు రాజాబాబు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. ఈ సందర్భగా ప్రముఖ పారిశరామి కవేత్తల నూతన కార్యవర్గం అధ్యక్షులు జే.విశ్వేశ్వర్ రావు,కార్యదర్శి ఈ.ప్రతాప్ కుమార్,వాసుదేవ్ రావుతో పాటు పలువురు ప్రముఖులు దేవవరపు రాజబాబుకు అభినందనలు తెలియజేశారు.

13 టన్నుల 80 కేజీల పశు మాంసం పట్టుకున్న పోలీసులు

పాయకరావుపేట, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: ఎటువంటి అనుమతులు లేకు ండా అక్రమంగా తరలిస్తున్న సుమారు 13 టన్నుల 80 కేజీల పశు మాంసాన్ని శనివారం పాయకరావుపేట పోలీసులు పట్టుకున్నారు.పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు ఎస్.ఐ జోగారావు తమ సిబ్బందితో హైవే మీద లక్ష్మీపురం జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నక్కపల్లి నుంచి తుని వైపు వెళ్తున్న ఐచర్ వ్యాన్ డ్రైవర్ పోలీసులను చూసి కొంత దూరంలో బండి ఆపి పరారయ్యాడు. అనుమానం వచ్చి ఎస్.ఐ జోగారావు వ్యానును తనిఖీ చేయగా వ్యాను లో మాంసం ఉన్నట్టు గుర్తించారు.అనంతరం పశు వైద్యున్ని పిలిపించి మాంసానికి పరీక్షలకు నిర్వహించగా పశు మాంసం గా నిర్ధారణ అయినట్టు తెలిపారు.వ్యాన్ నెంబర్ బట్టి వాహనం ఒరిస్సా రాష్ట్రానికి చెందినదిగా పోలీసులు గుర్తించారు.ఈ సంఘటన పై ఎస్.ఐ జోగారావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

వైఎస్సార్ సీపీలోకి కోరుకొండ దళం మాజీ సభ్యుడు

అరకులోయ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పెదబయలు కోరుకొండ మావోయిస్టు దళం మాజీ సభ్యుడు చిక్కుడు.చిన్నారావు అలియాస్ సుధీర్ చేరారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులైన కోరుకొండ మావోయిస్టు దళం మాజీ సభ్యుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజాసేవకు అంకితం కావాలని భావించిన కోరుకొండ మావోయిస్టు దళం మాజీ సభ్యుడిని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు చెట్టి. పాల్గుణ ఆహ్వానించి వైఎస్సార్సీపి కండువా కప్పారు. అణగారిన వర్గాలకు పదవులలో పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల వైసీపీలో చేరిన పెదబయలు కోరుకొండ మావోయిస్టు దళం మాజీ సభ్యుడిని వైయస్

తల్లికి ఉత్తమ చికిత్స అందించకనే దివ్యాంగుల జననం

- కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి ఏ.రామస్వామి

- 192 మందికి బ్యాటరీ మోటర్రైజెడ్ ట్రై సైకిళ్ళు

అనకాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: శిశువు గర్భంలో ఉన్నప్పుడు తల్లికి సరియైన చికిత్స అందకపోవడం వల్లనే దివ్యాంగులు జన్మించడం జరుగుతుందని కేంద్ర సామాజిక న్యాయం సాధికారత సహాయ మంత్రి ఏ.రామస్వామి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ మైదానంలో దివ్యాంగులకు ఉపకరణాలు శనివారం అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి రామస్వామి మాట్లాడుతూ ఇల్లాలు గర్భంతో ఉన్నప్పుడు భర్త ఆమె తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, ప్రభుత్వ డాక్టర్ల పర్యవేక్షణలో ఆసుపత్రిలో ప్రసవం జరిపించాలన్నారు. అనకాపల్లిలో దివ్యాంగుల సేవా కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి చేయూత గా నిలవడం అభినందనీయమన్నారు. నిబద్ధత గల అధికారులు, ప్రజా ప్రతినిధుల వల్లనే సంక్షేమం జరుగు తుందన్నారు. దివ్యాంగులలో ఐక్యూ, ప్రతిభ ఎక్కువగా ఉంటుందన్నారు. దివ్యాం గుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని, వాటి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగించు కోవాలన్నారు. బధిరులకు పూర్తి స్వస్థత చేకూరేందుకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాలలో దివ్యాంగులకు 3 నుంచి 5 శాతం రిజర్వేషన్ కల్పిం చేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, పంచా యతీరాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ముందు చూపుతో సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి నందువల్లనే వారి సహకారంతో ఇంతటి బృహత్ కార్యక్రమం సాధ్యమైందన్నారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఏ డి ఐ పి స్కీం క్రింద జిల్లాలో దివ్యాంగుల గుర్తింపు శిబిరం నిర్వహణకు కృత్రిమ అవయవాలు తయారీ కేంద్రం అలిమ్ కో (ఎఎల్ఐఎంసిఒ) హైదరాబాద్ వారు జిల్లాలో గత సెప్టెంబర్ నెలలో నాలుగు గుర్తింపు శిబిరాలను నిర్వహించారని అన్నారు. దాని ప్రకారం 1343 మంది లబ్ధిదారులను గుర్తించి 2015 సహాయ ఉపకరణాలు అవసరమని నిర్ధారించారని చెప్పారు. వీరిలో 192 మందికి బ్యాటరీ తో నడిచే మోటర్ ట్రై సైకిళ్ళను, 130 ట్రై సైకిల్స్ 265 చక్రాల కుర్చీలు 28 సిపి చైర్ 55 వాకింగ్ స్టిక్స్ , 608 వినికిడి మిషన్లు అవసరమని గుర్తించారన్నారు. వీటిలో కొన్నింటిని ఈ కార్యక్రమంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు అనుసరిస్తూ ఎంపీ డాక్టర్ సత్యవతి దివ్యాంగ ఉపకరణాలను అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయిలో దివ్యాంగులకు జాబ్ మేళా ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి మాట్లాడుతూ ఇటువంటి మానవీయ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, అధికారులు, జిల్లా యంత్రాంగం సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి రావడం అదృష్టంగా భావించాలన్నారు. నిత్యం జిల్లాలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అందరికీ సహాయ సహకారాలు అందించే జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వల్లనే ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. వచ్చే నెలలో దివ్యాంగులకు ఉపకరణాలను గుర్తించే మరో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పారిశ్రామికవేత్తలు కూడా దీనికి సహకారం అందించాలని కోరారు. అంతకుముందు బధిరులైన చిన్నారి బాలికలు పాటకు అనుగుణంగా చేసిన నృత్యం అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు పెట్ల ఉమా శంకర్ గణేష్, ఏ అదీప్ రాజ్, ఆర్డిఓ ఏ.చిన్నికృష్ణ, డిఆర్డిఎ పిడి శషిదేవి, ఏపీడి డైజీ, దివ్యాంగ శాఖ ఏడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీ ఆల్ ఇండియా మీట్ కు విద్యార్థి

అరకులోయ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సోదే.దేశాయ్ అనే గిరిజన విద్యార్థి జాతీయస్థాయి ఆర్చరీ మీట్ కు ఎంపికైనట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ విశాఖ మహా నగరం ఆంధ్రా యూనివర్సిటీలో ఈనెల 8వ తేదీన నిర్వహించిన జాతీయస్థాయి ఆర్చరీ మీట్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థి ప్రతిభ కనబరచాడన్నారు. దీంతోఆర్చరీ ఆల్ ఇండియా మీట్ కు కళాశాల విద్యార్థిను ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు. జాతీయస్థాయి మీట్ కు ఎంపికైన విద్యార్థి ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజులపాటు పంజాబ్ రాష్ట్రం గురుకాశీ యూనివర్సిటీలో జరిగే పోటీల్లో పాల్గొంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ గిరిజన విద్యార్థి సోదే.దేశాయ్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ ఆకాంక్షించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు కె.నాగబాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎస్.అప్పారావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

టేకు దుంగలు స్వాదీనం

గొలుగొండ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం సిహెచ్. నాగాపురం పంచాయతీ పల్లాపూరు గ్రామ శివారు ఓ ఇంట్లో దాచి ఉంచిన 12 టేకు దుంగలను స్వాదీనం చేసుకున్నామని కృష్ణదేవిపేట డిప్యూటీ రేంజ్ అధికారి కెవి.రాజేష్ తెలిపారు. ముందుగా వచ్చిన సమాచారం మేరకు పల్లాపూరు శివారులోని ఇంట్లో తనిఖీ చేయగా ఈ దుంగలు బయటపడ్డాయన్నారు. వాటిని స్వాదీనం చేసుకొని గొలుగొండ కలప డిపోకు తరలించినట్లు తెలిపారు. వీటి విలువ రూ.61వేలు ఉంటుందని అంచనా వేశారు. కలప యాజమాని జి.నూకరాజుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శ్రీరామనామంతో మారు మొగినపురుగులు పుట్టు గ్రామం

ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

పెదబయలు, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: మండలంలోని అరడకోట పంచాయతీ పురుగుగొడిపుట్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. రుగోడి పుట్టు నరసింహస్వామి దేవాలయం గురుస్వామి శివయ్య ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. షుగర్ కుట్టు గురుస్వామి కూడా రామకృష్ణ పరమహంస గురుస్వామి అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట చేశారు. శనివారం ఏకు జాము నుండి స్వామివారికి ప్రత్యేక హెూమం,అభిషేకాలు, పంచామృత స్నానాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ప్రతిష్టించారు. రామ నామముతో పురుగుడు పుట్టు గ్రామం మారుమ్రోగింది. భక్తిశ్రద్ధలతో గ్రామస్తులందరూ కాసం కాషాయం బట్టలు ధరించి అభయాంజనేయ స్వామి వారిని పూజలు చేసి భక్తిశ్రద్ధలుచాటుకున్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం గ్రామస్తులు అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ప్రధాన రహదారికి ఆనుకొని ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పురుగుడి పుట్టు గ్రామ జంక్షన్ పండగ సందడి వాతావరణం నెలకొంది ఏదేమైనాప్పటికీ శ్రీ రాముని భక్తులు రోజురోజుకు పెరుగుతుండడం విశేషం.

సమగ్ర శిక్ష ఉద్యోగులు పెన్ డౌన్

రావికమతం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: వివిధ డిమాండ్ల కోసం నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం నుంచి పెన్ డౌన్ చేస్తున్నామని ప్రకటించారు. వివిధ డిమాండ్ల సాధనకు పలుమార్లు నిరసన తెలియజేసినప్పటికీ ప్రభుత్వ స్పందించకపోవడంతో ఈనెల 20 నుంచి నిరవధిక సమ్మెకు వెళుతున్నామని నవంబర్ 30న నోటీస్ ఇచ్చారు జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నాలుగు రోజులు ముందుగానే శనివారం నుంచి పెన్ డౌన్ చేస్తున్నామని మండల రిసోర్స్ కేంద్రం వద్ద ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు శీను రామారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి లోగా ధాన్యం సేకరణ పూర్తి

బిజిలు సమర్పించకపోతే ఇతర జిల్లాల మిల్లర్లకు అవకాశం

గరుగుబిల్లి, డిసెంబరు 16, మేజర్‌న్యూస్: జిల్లాలో ధాన్యం సేకరణ సంక్రాంతి నాటికి పూర్తి చేయుటకు అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలి పారు. మండలపరిధిలోని గొట్టివలస గ్రామంలో ధాన్యం సేకరణ కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం సేకరణకు అన్ని పరికరాలు అందుబా టులో ఉన్నా యా లేదా అని గమనించారు. తేమశాతం, రవాణావిధానం, రవాణా వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు, ధాన్యం బస్తాల పరిస్థితి, ట్రక్ షీట్ జనరేషన్ పరిశీలించారు.ధాన్యం కొను గోలు సజావుగా జరగాలని ఆయన ఆదేశించారు. రైతుల కు ఇబ్బందులు ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా లో అవసరాలకు పోగా మిగిలి న ధాన్యం మొత్తం కొనుగోలుకు అవకాశం ఉందని ఆయన చెప్పారు. సంక్రాంతి నాటికి ధాన్యం సేకరణ పూర్తి చేయా లని ప్రయత్నిస్తున్నామని, అనివార్య కారణాల వలన జాప్యం జరిగితే జనవరి 20 నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు (బిజిలు) సమర్పిం చక పోతే ఇతర జిల్లాల మిల్ల ర్లకు అవకాశం కల్పించాలని అధికారులను జిల్లాకలెక్టర్ ఆదేశించారు. ఇందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. బిజిల జాప్యం మూలంగా ధాన్యం సేకరణలో ఇబ్బందులు తకెత్తరాదని ఆయ న చెప్పారు.ఈకార్య క్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం దేవుళ్ల నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయ భారతి, తదితరులు పాల్గొన్నారు.

వారం రోజుల పాటు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

మెళియాపుట్టి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజకవర్గం లో వారం రోజుల పాటు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు మొదటిరోజు మెలియాపుట్టి మండలం హెడ్ క్వార్టర్స్ లోని క్రిస్మస్ సన్నిధిలో జగన్ మోహన్ రెడ్డి పేరట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి పాస్టర్ బిచిత్రో లోతు గడ్డ తులసీ వరప్రసాదరావును శాలువతో సన్మానించారు. అనంతరం చాపర గ్రామంలో శివాలయంలో ఆ పరమేశ్వరుని సన్నిధిలో జగన్మోహన్ రెడ్డి పేరట ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు. ఆలయ పురోహితులు మహిళలు స్థానికులు తులసి వరప్రసాద్ రావును ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టుపురం గ్రామంలో ముస్లిం ప్రార్థన మందిరం మసీదులో అల్లా సమక్షంలో జగన్మోహన్ రెడ్డి పేరుతో ప్రార్థన చేయడం జరిగింది. జగనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్న మళ్లీ రావాలని లోతు గడ్డ తులసి వరప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మెలియాపుట్టి మండలం ముల్లేటి శ్రీనివాస్ ఆచారి, రతన్ రెడ్డి, పాడి వెంకటేష్, పాడి కృష్ణారావు, గండేటి చిన్నారావు, రట్టిని సర్పంచ్ శ్యాముల్ బాబు, బి. శ్రీను, రమణమూర్తి, గంగు వాసు, మజ్జి భుజంగ రావు, కొయిలాపు సంజీవరావు, ఆగతముడీ నాగేశ్వరరావు, లోతుగడ్డ ఇందిరా రామ్, ఆనందరావు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులోని గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న దాడి రత్నాకం

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 16, మేజర్ న్యూస్: మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీ గ్రామంలో నెలకొల్పిన గౌరీ పరమేశ్వరులను అనకాపల్లి వైసీపీ పార్లమెంటరి పరిశీలకులు దాడి రత్నాకర్ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌరీ పరమేశ్వరుల అనుపు మహెూత్సవం సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాడి రత్నాకర్ ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు 'టిడిపి' నాయకులు మద్దతు

మద్దతు తెలిపిన టిడిపి నాయకులు మదు తదితరులు

గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టిన అంగన్వా డీలకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం సంఘీభావం తెలియజేశారు. ఈ మేరకు మండల తెలుగు దేశంపార్టీ కన్వీనర్ అక్కేన మధుసూదనరావు,తెలుగు దేశంపార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధులు మర్రాపు పురుషో త్తంనాయుడు, మర డాన తవిటినాయుడు,అంబటి తవిటినాయుడు, ఎం బి విజయవాంకుసం, పెద్దింటి పూర్ణచం ద్రరావు,ఎడ్ల శ్రీనివా సరావు, కోట భరత్ కుమార్ తదితర నాయ కులు అంగన్వాడీలు చేపట్టిన రిలేనిరా హార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ మధుసూ దన రావు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్ష ణమే పరిష్కరించాలని డిమాం డ్ చేశారు. ఇప్పటికైనా ప్రభు త్వం అంగన్వాడిల సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంకపల్లి రామారావు, సీర నారాయణరావు, చొక్కాపు దామోదరరావు, జి వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలకు బీరువాల వితరణ

అరకులోయ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు అవనిగడ్డ అంజనాస్ ఫౌండేషన్ మూడు ఐరన్ బీరువాలు వితరణగా అందించింది. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫర్నిచర్ కొరత పట్టిపీ డిస్తున్న దృష్ట్యా దీన్ని గమనించిన అంజనాస్ ఫౌండేషన్ కళాశాల నిర్వాహకుల అభ్యర్థన మేరకు ఓ అడుగు ముందుకేసి కళాశాలకు ఖరీదైన బీరువాలను అందజే సింది. అంజనాస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బచ్చు నవీన్ చేతుల మీదుగా అందజేసిన మూడు ఐరన్ బీరువాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రామకృష్ణ శనివా రం వినియోగంలోకి తీసుకువచ్చారు. కళాశాలకు విలువైన ఐరన్ బీరువాలను విత రణగా అందించిన అంజనాస్ ఫౌండేషన్ నిర్వాహకులకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి. చలపతిరావు, మహిళా కళాశాల వార్డెన్ విజయ, అధ్యాపకులు సునీల్ కుమార్, గోపాలకృష్ణ, డాక్టర్ బలరాం, అంజనాస్ ఫౌండేషన్ ప్రతినిధులు బచ్చు సతీష్, శరణ్య, సన్యాసిరావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

గొలుగొండ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: గొలుగొండ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగశేషు మాట్లాడుతూ.. పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జి స్ఫూర్తితో అంగన్వాడీలు సమ్మెను ఉదఅతం చేయాలన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. బ్రమరాంబ, పద్మ, సత్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మెయిన్ రోడ్ లో గుర్తించిన ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించాలి

రావికమతం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: మండలంలో కొత్తకోట గ్రామంలో బి.యన్ రోడ్ కు ఇరువైపుల ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఎస్ కృష్ణ మోహన్ లిఖిత పూర్వకమైన నోటీసులు శనివారం జారీ చేశారు. మెయిన్ రోడ్ ను విస్తరించడానికి గాను ఇప్పటికే ఆర్ అండ్ బి,సర్వే అధికారులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను గుర్తించి మార్కింగ్ చేసిన విషయం కూడా తెలిసిందే నని ఈ నోటీసులో పేర్కొన్నారు ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగింపుకు పలుమార్లు గడువు ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ నెల 18 సోమవారం నుంచి ఆక్రమణలు పంచా యతీ ఆధ్వర్యంలో తొలగిస్తామని నోటీసులో వివరించారు ఈ సందర్భంగా ఆక్రమణదారుల ఆస్తులకు ఎటువంటి నష్టము జరిగిన పంచాయతీకి బాధ్యతలు లేదని నోటీసులో పేర్కొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ఇంటింటికి త్రాగునీరు

మెలియాపుట్టి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: మెళియాపుట్టి మండలం బాణాపురం గ్రామపంచాయతీ బాలేరు గిరిజన గ్రామానికి కొంతకాలం నుంచి త్రాగునీరు లేక సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ బావి నీళ్లు పై ఆధారపడి ఆ గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులకు జగనన్న ప్రభుత్వం శాశ్వత పరిష్కారం ఆ గ్రామానికి రక్షిత మంచినీటి సౌకర్యం కొరకు సుమారు 3.80 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించి శరవేగంతో పనులు పూర్తిచేసి ఇంటింటికి త్రాగునీరు కొళాయిలు ఏర్పాటు చేయడంతో ఆ గ్రామ ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. ఈ రక్షిత మంచినీటి పథకం స్థానిక సర్పంచ్ పెద్దింటి చందర్రావు చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ పెద్దలు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

7.5 లక్షల నిధులుతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ప్రారంభం

అచ్చుతాపురం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: మండలంలో శనివారం తంతడి గ్రామపంచాయతీ,అచ్చుతాపురం మండలంలో యలమంచిలి శాసనసభ్యులు యు. వి.రమణ మూర్తి రాజు ఆదేశాల మేరకు జల్ జీవన్ మిషన్ హర్ ఘర్ జల్ మిషన్ ద్వారా 7.5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ఆధారిత పంపు ప్రారబిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో తంతడి గ్రామ సర్పంచ్ చోడిపల్లి ము రళి ఎం పీటీసీ రాజన పద్మజా అప్పారావు, కిరణ్, గ్రామనాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

- ఎరుపురంగు చీరలు కట్టుకుని నిరసన తెలిపిన అంగన్వాడీలు

- సమస్యలు పరిష్కరిం చేంత వరకు సమ్మె కొనసాగిస్తాం

గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహి స్తున్న సమ్మె కొనసాగుతోంది. ఈ మేరకు శనివారం ఎరుపురంగు చీరలు కట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు బంటు దాసు, కరణం రవీంద్ర లు మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుం దని విమర్శించారు. సచివాలయ సిబ్బంది వాలంటీ ర్లతో అంగన్వాడీ కేంద్రాలు నడిపిం చాలని చూడడం అవివేకమైన చర్యని పేర్కొన్నారు. లబ్ధిదా రులకు ఎలాంటి అపాయం జరిగిన ప్రభుత్వ అధికారులదే బాధ్యతని ఈసందర్భంగా హెచ్చరించారు. అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ గౌరమ్మ,ఎం సరస్వతి లు మాట్లాడుతూ బలవంతం గా అంగన్వాడీ కేంద్రాలను తెరి పించిన పక్షంలో సెంటర్లో ఉన్న స్టాకుకు సంబంధించి హెచ్చుత గ్గులకు భవిష్యత్తులో తమను బాధ్యులుగాచేస్తే ఊరుకునే ప్రసక్తేలేదన్నారు.ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యలపై ఇప్పటికే అనేక దఫాలుగా అధికారులకు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడంలేదన్నారు.అంగన్వా డీలను బెదిరింపులకు పాల్పడ డం సరైనవిధానం కాదని తెలి పారు.ఇప్పటికైనా అంగ న్వాడీల సమస్యలను సామ రస్యంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.అంగన్వాడిలు నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెను విఫలం చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన

గొలుగొండ, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: గొలుగొండ మండల విద్యాశాఖ లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 20 నుంచి సమ్మె చేస్తామన్నారు. ఎంటిఎస్ అమలు చేయాలని, సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వారు కోరారు.

మునగపాక అయ్యప్ప స్వామి ఆలయం వద్ద హిందూ సమ్మేళనం

మునగపాక, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: దేవాలయాలు కేంద్రంగా నిత్యం జరిగే కార్యక్రమాలు జరుగుతూ ఉండాలని సమరసతా సేవా ఫౌండేషన్ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారకులు ఆడారి గంగాధర్ అన్నారు.శనివారం మునగపాక మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో సమరతా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళలో ముందుగా హాజరైన భక్తులతో మునగపాకలో ప్రధాన రహదారులగూండా, శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వేదికపై భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, రామనామం యొక్క గొప్పతనం తెలియజేస్తూ, నేడు జీవన విధానంలో రామాయణం గాధ సంసార జీవితంలో ఏ విధంగా తోడ్పడుతుందో తెలియచెప్పారు.గురువులకు సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో సమరసతా సేవ ఫౌండేషన్ అనకాపల్లి జిల్లా మహిళా ప్రముఖ్ పోతు రంగారావు , ధర్మప్రచారకులు నక్కా సత్యన్నారాయణ ఎలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు ,సంయోజక్ బి వి రమణ, మండల కన్వీనర్ ఆడారి లక్ష్మణరావు, కొణతాల వెంకటరావు, రాంబిల్లి మండల కన్వీనర్ చింతకాయల గగన్ కుమార్ ,అర్చకులు సత్తాడ కాళి, ముప్పిడి ఈశ్వరరావు, కొయిలాడ దశావతారం,తేలు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంకో మూడు నెలల్లో అందరి కష్టాలు తీరుతాయి

- మన ప్రభుత్వం వస్తుంది మన సమస్యలు పరిష్కరించుకుందాం

- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు

మునగపాక, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: ఇంకో మూడు నెలలు ఆగితే మన ప్రభుత్వం వస్తుందని అందరి సమస్యలు పరిష్కరించుకుని అభివృద్ధి పథంలో నడుద్దామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు అన్నారు.యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం ఉదయం తిమ్మరాజుపేట గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను వింటూ వారి దగ్గర నుండి దరఖాస్తులు తీసుకుంటూ మునగపాక అరబుపాలెం జంక్షన్, ఒంపోలు, నాగులపల్లి మీదుగా పాదయాత్ర కొనసాగింది. మునగపాక లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలు విని వారి నుండి వినతిపత్రం స్వీకరించారు. మండలకాంప్లెక్సు జంక్షన్ వద్ద మీసేవా నిర్వాహకులు కర్రి బస్కరావు అధ్వర్యంలో లోకేష్ బాబుకు తమకు ఉపాధి లేకుండాపోయిందని, మీసేవ నిర్వాహకులకు మేలుకలిగేలా చుడాలని వినతిపత్రం అందించారు. యాదవజాతి సమస్య లగురించి జనసేననాయకుడు చొప్ప శ్రీను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు బీమంశెట్టి శ్రీనివాసరావు, అడారి మంజు,కడియం అనురాధ, ఆడారి జానకి, దొడ్డి శ్రీనివాసరావు, పెంటకోటవిజయ్, మొల్లేటి సత్యనారాయన, మల్ల వరాహ నరసింగరావు, రాజశేఖర్,ఉల్లింగాల సంతోష్,మల్ల రాజేష్,మురళి,సురిసెట్టీ రాము, బీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.జనసెన నాయకులు టెక్కలి పరశురాం, కాళ్ల చంద్రమోహన్, పాలిపినిరాము, ఆడారి శ్రీకాంత్, మొల్లేటి వినోద్, సరిశా నాగార్జున, కే. సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం

అచ్చుతాపురం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: మన దేవాలయాలు లో నిత్యం జరిగే కార్యక్రమాలు ఖచ్చితంగా జరుగుతూ ఉండాలని "సమరసతా సేవా ఫౌండేషన్" ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారకులు ఆడారి గంగాధర్ అన్నారు. శనివారం నాడు మునగపాక మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో " సమరతా సేవ ఫౌండేషన్ "ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళలో ముందుగా హాజరైన భక్తులతో మునగపాక లో ప్రధాన రహదారులగూండా, శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వేదికపై భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, రామ నామం యొక్క గొప్పతనం తెలియజేస్తూ, నేడు జీవన విధానంలో రామాయణం గాధ సంసార జీవితంలో ఏ విధంగా తోడ్పడుతుందో తెలియ చెప్పారు. గురువులకు సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో "సమరసతా సేవ ఫౌండేషన్ " అనకాపల్లి జిల్లా మహిళా ప్రముఖ్ శ్రీ పోతు రంగారావు , ధర్మప్ర చారకులు శ్రీ నక్కా సత్యన్నారాయణ ఎలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, సంయోజక్ బి వి రమణ, మండల కన్వీనర్ ఆడారి లక్ష్మణరావు, కొణతాల వెంకటరావు, రాంబిల్లి మండల కన్వీనర్ చింతకాయల గగన్ కుమార్ , అర్చకులు సత్తాడ కాళి, ముప్పిడి ఈశ్వరరావు, దశావతారం ,తేలు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొన్న నాగూరు విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన సర్పంచ్ కేతిరెడ్డి శిరీష

గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నాగూరు గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యా ర్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొన్నారు.ఇటీవల నిర్వహించిన మండలస్థాయి, మరియు పార్వతీపురం మ న్యం జిల్లా స్థాయి ఆటల పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొన్నారు. ఈమేరకు పాఠశా లలో చదువుతున్న దత్తి సాయికుమార్ అండర్ 17 లో లాంగ్ జంప్ పోటీల్లో పాల్గొన్నారని, అదేవిధంగా దత్తి నిత్యశ్రీ అండర్ 17 త్రో బాల్, ఎస్ ఎస్ భానుశ్రీ అండర్ 14 త్రో బాల్, ఎం సౌందర్య అండర్ 17 నెట్ బాల్, సిహెచ్ గిరిప్రసాద్ అండర్ 17త్రోబాల్, అజ్జాడ అశోక్ అండర్ 17 నెట్ బాల్, పోటీల్లో పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ రాజే శ్వరరావు,వ్యాయామ ఉపాధ్యాయులు జి నాగేంద్రనాయు డులు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను శ్రీచంద్రశేఖర స్వామిఆలయ కమిటీ చైర్మన్ కేతిరెడ్డి కూర్మినాయుడు, కే తిరెడ్డి అచ్యుతరావు, అక్కేన వెంకటనాయుడు తదితరులు అభినందించారు.

సర్వశిక్ష ఉద్యోగులు పెన్ డౌన్ కార్యక్రమం

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష ఉద్యోగులకు తక్షణమే పెండింగ్ బకాయి వేతనాలను చెల్లించా లని డిమాండ్ చేస్తూ శనివారం నుండి పెన్ డౌన్ కార్యక్రమమును చేపడుతున్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో పెన్ డౌన్ కార్యక్ర మానికి సంబంధించి శుక్రవారం మండల విద్యా శాఖ అధికారి నగిరెడ్డి నాగభూ షణరావుకు సమగ్రశిక్ష ఉద్యో గులు బోను రామకృష్ణ, రేగిడి రాంబాబు, రమణమ్మ, వాకాడ శారద, తదితరులు నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగు జీతాలను తక్షణమే విడుదల చేయడంతో పాటు ఉద్యోగు లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రస్తుతం పెన్డౌన్ కార్యక్రమ మును చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 20వ తేదీ లోగా సమస్యల పరిష్కరిం చకపోతే నిరవధిక సమ్మె చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు ఎడ్ల యశోద, ఎం శంకరరావు,ఐ సి ఆర్ టి యర్రా వీర్రాజు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

పనులు పర్యవేక్షణ చేస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిదెల్ల శ్రీనువాస్

అచ్చుతాపురం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామం లో తాగు నీటి సమస్య కు శాశ్వతం గా పరిష్కారం దిశ గా లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రక్షత మంచినీటి ని అందిస్తుంది. అని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిదెల్ల శ్రీనివాస్ అన్నారు. రాంబిల్లి మండలం వెల్చురు లో జలజీవన్ మిషన్ ద్వారా జరుగుతున్న ఇంటి ఇంటి కి కుళాయి పనులను అయన పర్యవేక్షణ చేశారు. ఆయన మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో ఇప్పటికే నీటి సరఫరా జరుగుతుందని. ప్రజల కు మెరుగైన వసతులు. సంక్షేమ పథకాలు తో పాటు విద్య వైద్యం వంటి వాటిపై జగనన్న ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి పెట్టింది అని శ్రీనివాస్ అన్నారు.. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు అనకాపల్లి నాగరాజు..పిల్లి అప్పలనాయుడు. తదితరులు పాల్గొన్నారు..

అంగన్వాడీలకు న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలి

ఎమ్ ఆర్ ఓ ఆఫీసు డిటికు వినతిపత్రం అందజేశాన అంగన్వాడీలు

అచ్చుతాపురం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి. ఐదవరోజు అచ్చుతాపురం మండలంలో ర్యాలీ ధర్నా నిర్వహిం చి తహసిల్దార్ కార్యాలయంలో డీటీ కి వినపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము మండల కన్వీనర్ కే సోమ నాయుడు మాట్లాడుతూ అంగన్వాడీలు ప్రభుత్వం ముందు ఉంచిన న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోగా బలవంతంగా అంగన్వాడి కేంద్రాలను తెరిపించ డాన్నీ అడ్డుకుంటామని అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, తెలం గాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూ టీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఐ సి డి ఎస్ కు బడ్జెట్ పెంచాలని, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, హెల్పర్లు ప్రమోషన్లు నిబంధన రూపొందించాలని, ప్రమో షన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలి. సర్వీస్ లో ఉండే చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమా ఇవ్వాలి. వైయస్సార్ సంపూర్ణ పోషణ మినీ చార్జీలు పెంచాలి, గ్యాస్ను ప్రభుత్వమే సరఫరా చేయాలి, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలి, 2017 నుండి టీఏ బిల్లులు ఇతర బకాయిలు బిల్లులు వెంటనే ఇవ్వాలి, గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో పాదయాత్ర చేసినప్పుడు తెలంగాణ కన్నా మీకు అదనంగా జీతాలు పెంచుతామని వాగ్దానం చేశారు, నేటికీ నాలుగున్నర సంవత్సరాల పూర్తయిన మా సమస్యలు పట్ల ఈ ప్రభుత్వం శత శుద్ధితో వ్యవహరించడం లేదని అంగన్వాడి ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వాన్ని న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేకుంటే మా పోరాటం మరింత ఉద్రితం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు బి జయ నారాయణమ్మ శశికళ రత్నం వరలక్ష్మి మంగ అంగన్వాడి టీచర్లు ఆయాలు మినీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారము అందించాలి

- ఎంపీడీవో కార్యాలయ అధికారులకుఆదేశాలుజారీ

- సచివాలయ సిబ్బందికి తాత్కాలిక బాధ్యతలు అప్పగింత

గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: అంగన్‌వాడి కార్యక ర్తలు, సహాయకు లు సమ్మెలోకి వెళ్లిన నేపథ్యంలో అంగన్‌వా డీల ద్వారా పౌష్టికాహారం పొందుతున్న పిల్లలకు అందు తున్న సేవల్లో అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టా లని జి ల్లా కలెక్టర్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారికి ఇబ్బందు లు కలగకుండా చూసేందుకు వాటిని వెంటనే తెరిపించి సేవలు కొనసాగించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఐ సి డి ఎస్ అధికా రులను ఆదేశించారు. అయితే పలుగ్రామాల్లో అంగన్వాడి సిబ్బంది సమ్మె చేస్తున్నం దువల్ల తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపిం చమని తల్లిదండ్రులు అధికా రులకు చెబుతున్నారు. దీంతో చేసేది లేక బలవంతంగా అధికా రులు పిల్లలను కేంద్రాలకు తీసుకువస్తున్నారు. గ్రామసచి వాల యాల్లో పనిచేసే సంక్షేమ కార్యదర్శులు, మహిళా పోలీసు లు, విఆర్ఓలు వాలంటీర్లు తదితర సచివాలయ సిబ్బంది లో ఒక్కొక్కరికి ఒక్కోఅంగన్వాడీకేంద్రం బాధ్య తలు అప్పగిస్తున్నారు. అన్ని అంగన్ వాడీ కేంద్రాలు ఉద యం 9 గంటలకు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో తెరవా లని,పిల్లలను ఆయా కేంద్రాలకు రప్పించాలని ఆదేశిం చారు. వ్యవసాయ, విద్యుత్,పశుసం వర్ధక సహాయకులు, ఏ.ఎన్. ఎం.లు వంటి సిబ్బందికి అంగన్ వాడీ బాధ్యతలు అప్ప జెప్పవద్దని సూచించారు. సచి వాలయ సిబ్బందికి అంగన్ వాడీకేంద్రాల బాధ్యతలను అప్పగించారు. ఆయాఅంగన్ వాడీల పరిధిలో ఉద యం 9గంటలకు కేంద్రాలను తెరవడం జరుగుతుందనే సమాచారం తెలియ జేస్తున్నారు. అంగన్ వాడీభవ నాలు,స్కూల్ ప్రాంగణాల్లో లేనిచోట స్వయం సహాయక సంఘాలు ద్వారా పౌష్టికాహా రం వండించి పిల్లలకు అందించే ఏర్పాట్లు చేయాలని వైయస్సార్ క్రాంతిపదం అధికారులను ఆదేశించారు.ఇదిలాఉండగా పిల్లలను కేంద్రాలకు రప్పించి పౌష్టికాహారమును వండిపెట్ట డం అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటల వరకు చూడడం వంటి పనులన్నీ తామేలా చేస్తామని పలువురు సచివాల య ఉద్యోగులు అసహనం వ్యక్తంచేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభు త్వం అంగన్వా డీలకు ఇచ్చిన హామీలను పట్టించుకో కుండా సమస్యలు పరిష్కారం పై దృష్టిపెట్టకు ండా అంగన్వా డీలను గాలికి వదిలేసి సచి వాలయ ఉద్యోగులద్వా రా కేంద్రాలను నిర్వహించే అంశమును అంగన్వాడీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

17 నుంచి దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి

ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చే పోస్టర్స్ ఆవిష్కరణ

అనకాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: అనకాపల్లి దేవునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు ఈనెల 17 నుంచి జనవరి 14 వరకు ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేపట్టినట్లు ఆ దేవస్థాన కమిటీ ఛైర్మ న్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గోడ, కర పత్రికలను శనివారం ఆవిష్కరించారు. ఆలయంలో నెలరోజుల పాటు పలు ఆధ్యాత్మిక, సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సకలా రాజ్యలక్ష్మి గోవింద రావు, ఈవో టి. రాజులోచన వెల్లడించారు. 16 అర్ధరాత్రి నెలగంట పెడతామ న్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ నెల 23 రాత్రి 2.30 గంటలకు సుప్రభాతం ఉంటుందన్నారు. అనంతరం వైకుంఠ ద్వార దర్శనం ను రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, హిమగౌరి దంపతులు ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సకలా రాజ్యలక్ష్మి గోవిందరావు, ధర్మకర్తల మండలి సభ్యులు సుంకరి వెంకటేశ్వరరావు, సూరిశెట్టి చిన సన్యాసిరావు, వుమ్మిన పైడి రాజు, శ్రీధరాల కోమలి, రాజాన లక్ష్మి, బెళ్ళన అనురాధ, పులకండమ్ గిరి బాబు, అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు బకాయిపడ్డ జీతాలు తక్షణమే చెల్లించకుంటే ఆందోళన

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ

అనకాపల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: జిల్లాలో వివిధ పంచాయితీలో పారిశుద్ధ్య పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్, కాంట్రాక్టు కార్మికులకు 2 నుంచి 8నెలలు వరుకు బకాయిపడ్డ పెండింగులో ఉన్న జీతాలు తక్షణమే చెల్లించకుంటే ఆందోళన చేపడతామని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ అండ్ స్వచ్ఛ భారత్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లాప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ హెచ్చరించారు. నియోజకవర్గం లో వివిధ పంచాయతీ కార్మికులతో అనకాపల్లిలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం లో కీలకంగా ఉన్న కార్మికులకు జీతాలు అందివ్వడం లో అలసత్వం తగదన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్వచ్ఛ భారత్ మిషన్ లోని కార్మికులకు వేతనాలు ఆరు వేలు నుంచి పది వేలకు పెంచుతున్నట్లు ప్రకటించిన జీవో 680 అమలుకు నోచుకోలేదన్నారు. ఇదిలావుంటే భద్రతా సౌకర్యాలు, పనిముట్లు సకాలంలో అందించి గుర్తింపు కార్డులు ఇచ్చి సంవత్సరానికి మూడు జతలు బట్టలు ఇవ్వాలని, సామాజిక భద్రతా చట్టంలో భాగంగా కార్మికులందిరికి పిఎఫ్. ఇ.యస్.ఐ. సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వాయిబోయిన శేఖర్, పంచాయితీ కార్మికులు చేవ్వేటి నేస్తాలు, నాయుడు, కొండబాబు, అర్జున, మాణిక్యం, రామచంద్రరావు, లక్ష్మణ రావు, రామమోహన్రావు, రామారావు, రమణ పాల్గొన్నారు

యుద్ధ ప్రాతిపదికన కల్వర్టుగోడ నిర్మాణం

- స్పందించిన ఆర్.అండ్.బి అధికారులు

- సమస్యపరిష్కారంపై ధన్యవాదాలు తెలిపిన పారినాయుడు

గరుగుబిల్లి, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: పార్వతీపురం కురు పాం ఆర్ అండ్ బి రహదారి పరిధిలోని తోటపల్లి పాత రెగ్యులేటర్ ఆనుకుని రహదారి మలుపులో ఉన్న కల్వర్టు గోడ నిర్మాణం చేపట్టేందుకు శనివా రం ఆర్ అండ్ బి అధికారులు తగు చర్యలు చేపట్టారు. కల్వర్టుకు సంబంధించి కొంతమేర గోడ కూలిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయమును "సూర్య" దినపత్రికలో ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే.ఈ మేరకు "సూర్య" వార్తకు స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు కల్వర్టు గోడ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కల్వర్టు వద్ద గోడ నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని మండల ఆర్ అండ్ బి ఏఈ పెద్దింటి ప్రమీల తెలిపారు. ఇదిలా ఉండగా తమకు అనుమతిస్తే రక్షణగోడ మరమ్మత్తుల పనులు చేపడతామని జట్టు ఎగ్జి క్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డి పారినాయుడు గడిచిన మూడురోజుల క్రితం ప్రకటిం చారు. కల్వర్టు పనులకు సంబం ధించి ఈప్రాంతవాసులము విరాళాలు పోగుచేసుకొని మరమ్మత్తుల పనులను పూర్తిచేస్తామని ఈసందర్భంగా పాత్రికేయులు దృష్టికి తీసుకు వచ్చారు.ఈనేపథ్యంలోనే పార్వతీపురం కురుపాం ఆర్ అండ్ బి రహదారి పరిధిలోని తోటపల్లి పాత రెగ్యులేటర్ ఆనుకుని నిర్మాణం చేపట్టిన కల్వర్టు గోడ కూలిన విషయంపై వార్తను ప్రచురించడం జరిగిం ది.ప్రస్తుతం అధికారులు స్పందించి కల్వర్టుగోడ నిర్మాణం చేపట్టడంతో జట్టుఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ పారినాయుడు ధన్యవాదాలు తెలియజేశారు.

నారా లోకేష్‌కు మద్దతుగా పేట యువకిశోరం

చోడవరం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: యువ గళం పాదయాత్రలో భాగంగా అనకాపల్లి జిల్లాకు చేరుకున్న నారా లోకేష్ కు బుచ్చయ్యపేట మండలం, విజ యరామరాజుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు దొడ్డికిషోర్ శనివారం పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్ కు సంఘీభావం తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో, ఆంధ్రప్రదేశ్ యువతకు నారా లోకేష్ దిశ, నిర్దేశం ఎంతో అవసరమని, భావితరాల భవిష్యత్తుకు విజన్ ఉన్న నాయకుడు అవసరమని, రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ టిడిపికి మద్దతు తెలిపి, బాసటగా నిలవాలని కోరారు.

శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన

అచ్చుతాపురం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: అచ్చుతాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం జరుగుతున్న అన్నదాత కార్యక్రమంలో భాగంగా ఈరోజు సంబారి సత్యనారాయణ, లక్ష్మీ దంపతులు (ఆర్మీ.) (అచ్యుతాపురం)వారు కుమారుడు తేజ రిత్విక్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది వారికి వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు, తెలియజేశారు.

ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన విశాఖ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి

మర్రిపాలెం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ప్రశాంత్ (23) ఎంపికయ్యారు. డిసెంబర్ 9 నుంచి 12 వరకు రాజమండ్రి ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జరిగిన సౌత్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని జనవరి 24 నుండి 27 వరకు పంజాబ్ లో ఉన్న ఎల్.పి.యు లో జరగనున్న ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించాడు. ఈ పోటీలలో అర్హత సాధించడం పట్ల కళాశాల యజమాన్యం ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీధర్ పట్నాయక్, ఏవో సుబ్బరాజు వివిధ విభాగాల అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్స్ ఏ కుమార్, ఎస్ గుసరాజు ఎంపికైన ప్రశాంతను అభినందించారు. అదేవిధంగా ప్రిన్సిపల్ ఫిజికల్ డైరెక్టర్స్ ను అభినందించి భవిష్యత్తులో విద్యార్థిని, విద్యార్థులకు అన్ని క్రీడల్లో పాల్గొనేల శిక్షణ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సి. పి. ఐ. జిల్లా కార్యదర్శి మరుపల్లి పైడిరాజు మద్దతు

భీమునిపట్నం, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: డబ్బులు లేవు అందుకే అంగన్వాడీ కార్మికులకు జీతాలు పెంచలేం అని చెప్పడం రాష్ట్ర ప్రభుత్వ దివాలాకోరుతనానికి నిదర్శనమని సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు విమర్శించారు. గడిచిన నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులు సమ్మె లో భాగంగా శనివారం భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఏఐటీయూసీ సంయుక్తంగా నిర్వహించిన ఆందోళనకు మద్దత్తు తెలిపి మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి ఆస్తులు ఇవ్వమని అడగడం లేదని వారు చేస్తున్న సమాన పనికి సమాన వేతనం 26 వేలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చెయ్యాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ గా ఇవ్వాలని న్యాయమైన కోర్కెలు తక్షణమే తీర్చాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్స్ సాధించే వరకు మీరు చేస్తున్న ఆందోళనకు సిపిఐ సంపూర్ణ సంఘీభావంగా ఉంటుందని తెలిపారు. ఈ నిరసనలో సీఐటీయూ నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి, ఏఐటీయూసీ నాయకురాలు అనురాధ అధిక సంఖ్యలో అంగన్వాడీ మహిళలు పాల్గొన్నారు.

ఐదువ రోజు తో ముగిసిన.. అవంతి ఇంజనీరింగ్ గ్రాఫిక్స్ మీద వర్క్ షాప్

తగరపువలస, డిసెంబర్ 16, మేజర్‌న్యూస్: అవంతి ఇంజనీరింగ్ కళాశాల లో ఐదవ రోజు తో ముగిసిన వర్క్ షాప్ జరిగినది.ఈ కార్య క్రమానికి ఐదు రోజు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్. రాంజీ విచ్చేసి డ్రాయింగ్ డెవలప్మెంట్ ఆఫ్ సర్ఫేస్స్ మరియు సెక్షన్స్ ఆఫ్ సోలిడ్స్ సెషన్ తీసుకుని మరియు దాని యొక్క ప్రాముఖ్యతను తెలియచేశారు అలాగే తరచుగా అన్వేషణాత్మకంగా ఉంటుంది, పరిశీలన, సమస్య-పరిష్కారం మరియు కూర్పుపై గణనీయమైన ప్రాధాన్యత ఉంటుంది. టెక్నాలజీ కోసం డ్రాయింగ్ కూడా క్రమం తప్పకుండా ఉపయోగించబడుతుంది, ఇది వాటి వ్యత్యాసాన్ని మరింత అస్పష్టం చేస్తుంది. ఈ ప్రయోజనాల కోసం రూపొందించిన డ్రాయింగ్‌లను అధ్యయనాలు అంటారు. అనీ ఇంజనీరింగ్ గ్రాఫిక్స్ యొక్క ప్రాముఖ్యతని తెలియచేశారు.విద్యార్థుల అందరూ కూడా డ్రాయింగ్ షీట్స్ మీద ప్రాక్టీస్ సెషన్ లో ఐదు రోజులు పాల్గొని విద్యార్థుల శిక్షణ పొందారు. ఈ కార్య క్రమానికి విద్యార్థుల మరియు అధ్యాపకులు వివిధ కళాశాల ల నుండి 300 వరకు పాల్గొన్నారు. షాప్ అనంతరం విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ అందరికీ సర్టిఫికెట్స్ ప్రొఫెసర్ కె.రాంజీ చేతులు మీదుగా అందజేశారు. ముఖ్య అతిథులుగా డైరెక్టర్. ఏ. చంద్ర శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఏ.అర్జున్ మరియు విభాగ అధిపతి లు పాల్గొన్నారు. ఈ కార్య క్రమాన్ని కన్వీనర్ లక్ష్మి శ్రామిక, కో కన్వీనర్ జే.ర్. పట్నా యక్, మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్.రాము మెకానికల్ అధ్యాపకులు పాల్గొన్నా రు. ఇలాంటి కార్య క్రమాలు చేస్తున్నన్నదున్న కాలేజ్ హర్షం వ్యక్తం చేశారు.

లోకేష్ ను కలిసిన తెలుగుదేశం నాయకులు

రామభద్రపురం,డిశంబర్16(మేజర్న్యూస్):తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మండలని చెందిన తెలుగుదేశం నాయకులు గురువారం కలిశారు మాజీ మంత్రి సుజీకృష్ణ రంగారావు

కు మీరంతా సైనికులుగా పనిచేయాలని ఆయన సూచించారు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుమ డ క తీ రు ప తీ నాయుడు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కరో తిరుపతిరావు డెంకాడ టిడిపి లీడర్ కంది చంద్రశేఖరు జిఎం వలస టిడిపి లీడర్ కృష్ణమూర్తి కలిసిన వారిలో ఉన్నారు అనంతరం సు జి కృష్ణ రంగారావు తో భవిష్యత్తులో అనుచరించవ లిస న పు హ ల పై చర్చించారు జిల్లాలో ఈనెల 20వ తేదీన పోలిపల్లి వద్ద జరుగునున్న యువగలయ త్ర ముగింపు చేయడానికి పార్టీ శ్రేణులు కార్యకర్తలుఅధిక స క్యలో రావాలి,కోరర్రు

బాడంగి హై స్కూల్లో సెల్ఫీ విత్ టాపర్

బాడంగి,డిసెంబర్16(మేజర్న్యూస్):బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎస్ఏ వన్ పరీక్షలలో వివిధ సబ్జక్ట్స్ లో టాపర్ గా నిలిచిన విద్యార్థులచే వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి శనివారం సెల్ఫీ విత్ టాపర్ కార్యక్రమం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ వారి ఆదేశానుసారం నిర్వహించడం,తల్లిదండ్రుల సమావేశం కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం ప్రతీ అసెస్మెంట్ అనంతరం విద్యార్థుల ప్రగతిని చర్చించేందుకు పేరెంట్స్ సమావేశం నిర్వహిస్తున్నామని ఈ విద్యా సంవత్సరం ఎస్ఏ వన్ పరీక్ష పూర్తి అయినందున దానికి సంబంధించిన తల్లితండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి పత్రాలు, ఆన్సర్ పత్రాలు తల్లిదండ్రులకు అందజేయడం జరిగిందని తల్లిదండ్రులందరూ విద్యార్థులు పాఠశాల సక్రమంగా హాజరయ్యేలా వారివిద్యా స్థాయిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చూడాలని కోరారు ఈసమావేశంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర లో పాల్గొన్న పాలవలస గౌరు

బాడంగి,డిసెంబర్ 16. మేజర్ న్యూస్:టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా 223వ రోజు శుక్రవారం అచ్చుతాపురం నుండి తిమ్మరాజుపేట వరకు కొనసాగిన యువగళం పాదయాత్రలో మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు ఉన్నారని మార్గ మధ్యంలో టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు

తమ యువ నాయ కుడు నారా లోకేష్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నట్లు శనివారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ కు ప్రజలంతా ఎక్కడికక్కడ బ్రహ్మరథం పడుతున్నారని రాబోయే ఎన్నికల్లో తప్పని సరిగా టిడిపి పార్టీ ఘనవిజయం సాధి స్తుందని ఆయన జోస్యం చెప్పారు తమ నాయకుడు నారా లోకేష్ శుక్రవారం 14.7 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని ఆ రోజు వరకు 3088.7 కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేసినట్లు ఆయన తెలిపారు ఈనెల 20వ తేదీన యువ గళం పాదయాత్ర ముగింపు సభకు తమ వాళ్లంతా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

20.66 లక్షలతో అంగన్వాడీ కేంద్రాల మౌలిక సౌకర్యాలు కల్పన

వంగర,డిసెంబరు16(మేజర్న్యూస్)మండలంలో 18 అంగన్ వాడీ సెంటర్ల వద్దను మౌలిక సదుపాయాలు కల్పనకోసం పేరుతో రూ.20.66 లక్షలు మంజూరు చేశారు.సంబంధిత అధికారులు ఈ నిధులను ఈ సెంటర్లకు కేటాయించారు. మండలంలో 69 అంగన్ వాడీ సెంటర్లుండగా కేవలం 18 అంగన్వాడీ సెంటర్ల కుమాత్రమే ఈ నిధులనుకేటాయించారు.అంగన్వాడీ,మినీ అంగన్వాడీసెంటర్లకు ఈ నిధులుకేటాయించినట్లు సం బందిత అధికారుల సమాచారం మేరకు తెలిసింది.పెర్మనెంట్ అంగన్ వాడీసెంటర్లు,అద్దె భవనాలు,పాఠశాలల్లో నడుస్తున్న అంగన్ వాడీ సెంటర్లు వద్దనువీటిని ఏర్పాటు చేయటానికి ఈ నిధులు మంజూరు చేశారు. కొన్ని అంగన్వాడీ సెంటర్లు వద్ద ను మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్,భవనాలకు పెయింటింగ్స్,విద్యుత్ తదితరసౌకర్యాలు కల్పించటానికి,మరికొన్ని సెంటర్ల వద్దను మంచినీరు సదుపాయం కోసం,మరికొన్ని సెంటర్ల లో మంచినీటి,లేవట్రీ లు నిర్మాణం నకు ఈ నిదులు మం జూరు చేశారు.డ్రింకింగ్వాటర్ కల్పన కోసం రూ.48000 లు,లేవట్రీ లు,పెయింటింగ్స్, మంచినీటి సౌకర్యం, అంగన్ వాడీ సెంటర్ల కు ఈ మూడు సదుపాయాలు కల్పించేందుకు ఒక్కొక్క సెంటర్ కు రూ. 160 678 యలు, కొన్ని

యలు, మరి కొన్ని భవనాలు వద్ద ను ఈ మూడుసౌకర్యాలు కల్పించటానికి రూ.1,23364 యలు,ఇంకొన్ని గ్రామాలలో 1,21050 రూపాయ లుగా సంభందిత అధికారులుమంజూరు చేశారు. మండలంలోకొప్పరవలస ఒన్,టు సెంటర్లకు, బంగారువలస, నీలయ్యవలస ఒన్,టు అంగన్ వాడీ సెంటర్లకు ఋషింగి టుసెంటర్ కు మంచి నీటిసౌకర్యం కల్పించటా నికి సెంటర్ కు రూ.48000 యలు వంతున నిధులు మంజూర య్యాయి.అంతేకుండాఎం.శీతారాంపురం టు, కొట్టిశఒన్,టు, ఎం.శీతారాంపురం ఒన్,టు, అంగన్ వాడీ సెంటర్ల వద్దను మంచినీరు, లేవట్రీ,విద్యుత్,పెయింటింగ్ వేయటానికి ఒక్కొక్కసెంటర్ కురూ. 160 678 యలు వంతునకేటాయించారు.అదేవిధంగా తలగాం ఒన్ సెంటర్ కు రూ. 125 678 యలు,శ్రీహరి పురం, కె.కొత్తవలస అంగన్ వాడీ సెంటర్కు చెరొక రూ. 79050యలు వంతున కేటాయిం చారు.మ గ్గూరు మినీ అంగన్వాడీ త్రీ సెంటర్కు రూ. 1,58364 యలు, దేవకివాడ కురూ.1,35678 యలు,జగన్నాథవలస స్కూల్ వద్దను రూ. 1,2150 యలు,కొండచాకరాపల్లి కాలనీ వద్దవీటి నిర్మాణానికి రూ.1,23364 యలు,రుషింగి ఒన్ అంగన్ వాడీ సెంటర్ కు రూ.1,21010 యలు,వంతున మంజూరు చేశారు.రజులగుమ్మడఒన్ అంగన్వాడీ సెంటర్ కు రూ.31050యలు కేటాయించారు.అయితే వీటి నిర్మాణ పనులు ఏవిధంగా నిబంధనల కను గుణంగా చేపడాతారన్నది ఐసీ డీ ఎస్ అధికారులు తెలియజేయ వలసి ఉంటుంది.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి,డిసెంబర్16(మేజర్న్యూస్):బొబ్బిలి మండలం గోపాలరాయుడు

పేట,సి.హెచ్ బొడ్డవలస గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవానికి బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు ముఖ్య అతిథిగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి వద్దని కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ.డి.శ్యాంసుందరరావు,ఎంపీటీసీ మర్రాపు చిన్నం నాయుడు, మాజీ సర్పంచ్ చొంగళ రామకృష్ణ,వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారిత పరీక్షలపై ఆర్డీవో సమీక్ష

చీపురుపల్లి,డిసెంబర్ 16(మేజర్ న్యూస్): లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ బి శాంతి అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన లింగ నిర్ధారిత పరీక్షల చట్టం అమలుపై శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో చీపురుపల్లి డివిజనల్ స్థాయి వైద్యాధికారులు, పోలీసు అధికారులుతో సదరు చట్టం అమలుపై తీసుకుంటున్న చర్యలు ప్రస్తుతం తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత సంఘంలో నెలకొని ఉన్న పురుష సంతాన ప్రాధాన్యత, ఆడపిల్లల పట్ల వివక్షత, మూఢనమ్మకాలు వంటి వివిధ సామాజిక కారణాల దృష్ట్యా కడుపులో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలిస్తే చాలు గర్భస్రావాలు చేయించుకోవడం విపరీతంగా పెరిగిపోయింది. అందుకే ప్రభుత్వం 0-6 సంవత్సరాలు బాలికల లింగ నిష్పత్తిని పెంచడానికి లింగ నిర్ధారిత పరీక్షల నిరోధ1994 చట్టంను కఠినంగా అమలు చేయడం ద్వారా లింగ నిర్ధారిత ఆడ శిశువుల భ్రూణ హత్యలు నిరోధించుటకు ఈ చట్టం ప్రాధాన్యతను ఇస్తుంది అని తెలియజేశారు. సమీక్షలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సూర్య నారాయణ, చీపురుపల్లి డి ఎస్ పి శ్రీనివాస చక్రవర్తి, చిన్న పిల్లల వైద్య నిపుణులు ఎం. నాయక్, స్త్రీ వైద్య నిపుణులు త్రివేణి, హ్యూమన్ రైట్స్ ప్రతినిది వి. పద్మలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం సిబ్బంది చిన్నతల్లి, ఏం చాముండేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్, కన్సల్టెంట్ పవన్ ఆశిష్, లింగ నిర్ధారణ నిరోధ చట్టం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

బొబ్బిలి రూరల్ సిఐ తిరుమలరావు

రామభద్రపురం,డిశంబర్16(మేజర్న్యూస్):రోడ్డు ప్రమాదాలు నివారణకు అన్య శరీలు తీసుకుంటున్నామని బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు అన్నారు శనివారం సాయంత్రం బైపాస్ రోడ్డు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు ఒరిస్సా బోర్డర్ దగ్గర కావడంతో గంజాయి గుట్కా డీలక్స్ వంటి మత్తు పదార్థాలు వాహనాల ద్వారా వచ్చే అవకాశం ఉన్నందున మెగా పెట్టామని సీఐ తెలిపారు మద్యం తాగి వాహనాలు వాహనాలు నడిపితే జైలు శిక్ష విధిస్తామని తెలిపారు వాహనాలు నడిపేవారు ప్రతివకులపై లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు మైనర్లు వాహనం నడిపితే వారి యజమానిపై కేసులు నమోదు చేస్తున్న హెచ్చరించారు వాహనాలు తనిఖీలు ఎస్సై బి సురేంద్ర నాయుడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

17 సూర్య
విజయనగరం

అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెకు సిపిఐ మద్దతు

బొబ్బిలి: డిసెంబర్ 16(మేజర్ న్యూస్)అంగన్వాడి డిమాండ్ల పరిష్కారం చేయాలని ఆందోళన చేస్తున్న అంగన్వాడీ ఆయాలు కార్యకర్తలకు మద్దతు తెలియజేసిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

పట్టణ కార్యదర్శి మునికాల శ్రీనివాసు తదితరులు తలపారు.ఈ మేరకు శనివారం వారు పట్టణం లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న దగ్గర వెళ్ళి మద్దతు ప్రకటించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బొబ్బిలి: డిసెంబర్ 16(మేజర్ న్యూస్):బొబ్బిలి మండలం కోమటిపల్లి ,కమ్మవలస గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవానికి శాసన సభ్యులు వారి సోదరులు

శంబంగి వేణు గోపాల నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో జెడ్పీటీస శంకిలి శాంత కుమారి ,పిఏసిఎస్ చైర్ పర్సన్ వంగపండు శ్రీరాములు నాయుడు, మాజి పిఏసిఎస్ అధ్యక్షులు గొట్టాపు సూర్యనారాయణ, కమ్మవలస గ్రామ సర్పంచ్ పిల్ల వసుంధర, భాస్కరరావు, సచివాలయ కన్వీనర్ కొల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల నిరసనకు టీడీపీ సంఘీభావం

చీపురుపల్లి,డిసెంబర్16(మేజర్న్యూస్): స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకుల ఉద్యమానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు. ఈ మేరకు శనివారం నిరసన శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు.గత కొద్ది రోజులుగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న అంగన్వాడీ కార్యకర్తల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని టీడీపీ నాయకులు మండి పడ్డారు. ఇప్పటికైనా వారిపై కక్ష సాధింపు చర్యలు మానుకొని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల

పార్టీ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, వి శ్రీరాముల నాయుడు, గడే సన్యాసప్పల నాయుడు, నారాయణరావు, సప్ప సూరప్పడు, ఆరతి సహు, శబ్బి సోనియా, పి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

17 సూర్య
పార్వతీపురం

ధాన్యపు కొనుగోళ్లను పరిశీలించిన జేసి గోవిందరావు

పాచిపెంట, డిసెంబర్ 16, మేజర్ న్యూస్:పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు విశ్వనాథపురం గ్రామంలో ధాన్యపు కొనుగోళ్ళను పరిశీలించారు, ఎంపీడీవో లక్ష్మి కాంత్, తాసిల్దార్ రాజశేఖర్లతో కలిసి రైతులతో మాట్లాడుతూ ఎకరానికి వచ్చిన దిగుబడి ఎకరానికి అయ్యే

గురించి రైతులను ప్రశ్నించగా గ్రామంలో పెద్దగా పంట నష్టాలు జరగలేదని తెలిపారు. బాగున్న గోన సంచులను మాత్రమే రైతులకు ఇవ్వాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. అలాగే రైతులకు అందుబాటులో ఉండి ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. తేమ శాతం 17% లోపు ఉండేటట్టు రైతులకు తెలపాలని, నాణ్యత ప్రమాణాలను జాగ్రత్తగా పరిశీలించి ధాన్యపు కొనుగోలను జరపాలని కొనుగోలు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మీకాంత్, తహసిల్దార్ రాజశేఖర్, వ్యవసాయ అధికారి తిరుపతిరావు మరియు రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలి

ఐటిడిఎ పీవో కల్పనా కుమారి

సీతంపేట,డిసెంబర్16(మేజర్న్యూస్)సీతంపేట మండలం కుసిమి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐటిడిఎ పీవో కల్పనకుమారి శనివారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం ధరల పట్టికపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అదే విధంగా ధాన్యం కొనుగోలుపై ప్రజలకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏవో హరిక్రిష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్సవంగా శంబర పోలమాంబ జాతర

"జాతర తేదీలుగా 22 న తొలేళ్ళు, 23 న సిరిమాను సంబరం, 24న అంపకోత్సవం

మక్కువ,డిసెంబరు16(మేజర్న్యూస్) ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతి గాంచిన శ్రీ శంబర పోలమాంబ జాతర మహోత్సవాలు రాష్ట్ర ఉత్సవాలుగా! రానున్న జనవరి నెలలో 22, 23, 24 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని రెవిన్యూ డివిజనల్ అధికారిని కే హేమలత తెలిపారు. మక్కువ మండలంలోగల శంబర జాతరపై పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శనివారం రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ) అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతర ప్రశాంతంగా, సజావుగా జరగేలా అందరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. జాతరకు వచ్చే ప్రతి భక్తుడు, భక్తురాలు పూర్తి సంతృప్తితో తిరిగి వెళ్లాలని అందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని ఆమె కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున లక్షలాదిగా భక్తులు తరలివస్తారని అందుకు తగిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండాలని ఆమె అన్నారు. గత అనుభవాల దృష్ట్యా! లోపాలను సవరించుకుంటూ విజయవంతం చేయాలని ఆమె కోరేరు. పోలీస్ బందోబస్తు తగినంత ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంతరాలు జరగకుండా చూడాలని పోలీస్ శాఖను కోరారు. తాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులూ ఉండరాదని ఆమె అన్నారు. కొలాయిలు, బోర్లు పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆమె ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు సిద్ధం చేయాలని ఆమె అన్నారు. గుడికి దగ్గరలో ఉండే గోముఖి నది ప్రవాహాన్ని గమనిస్తూ భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. పారిశుధ్యం పక్కాగా ఉండాలని! పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీల నుండి కార్మికులు, వాహనాలను పంపించాలని ఆమె అన్నారు. జాతర అనంతరం గ్రామంలో పూర్తి స్థాయిలో పారుశుధ్యం మెరుగు పరచాలని ఆమె తెలిపేరు. పారుశుధ్యం సక్రమంగా లేకపోవడం వలన తదుపరి రోజుల్లో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అన్నారు. అమ్మవారి మారు జాతర ముగిసే మార్చి నెల వరకు ప్రతి మంగళవారం పారుశుధ్యంపై దృష్టి సారించాలని ఆమె అధికారులుకు ఆదేశించారు. పార్కింగ్ స్థలాలు, వాటికి ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాలు పక్కాగా ఉండాలని, అచ్చట స్వచ్ఛంద కార్యకర్తలు

ఉండాలని ఆమె పేర్కొన్నారు. అత్యవసర సమయంలో అంబులెన్సులు వెళ్ళుటకు రహదారి అందుబాటులో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. అత్యవసర పరిస్థితులలో అవసరమగు అన్ని మందులు శిబిరాల్లో అందుబాటులో ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరాలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సిరిమాను తిరిగే రోజున విద్యుత్ సరఫరా నిలుపుదలలో మరిన్ని జాగ్రత్తలు పాటించాలని ఆమె ఆదేశించారు. అవసరమగు విద్యుత్ సరఫరాకు అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి రహదారి వంపు (కర్వ్) వద్ద విద్యుత్ కాంతులు ఉండాలని ఆమె అన్నారు. దెబ్బతిన్న స్తంభాలను తొలగించాలని ఆమె పేర్కొన్నారు. వనం గుడి వద్ద తక్కువ ఎత్తులో విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రజలకు సమాచారం ఇచ్చుటకు, సమాచారం స్వీకరించుట మైక్ ల ద్వారా ప్రకటించుటకు పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. కంట్రోల్ ఏర్పాటు చేసి అచ్చట నుండి సమాచారం అందించాలని సూచించారు. మైక్ ద్వారా ఇచ్చే సమాచారం జాతర జరిగే మొత్తం ప్రాంతంలో వినిపించాలని ఆమె అన్నారు. రవాణాకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని రహదారులు భవనాలు శాఖను సూచించారు. వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం ఇబ్బందులు ఉండకుండా తగిన బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజా రవాణా శాఖకు సూచించారు. దేవదాయ శాఖ అవసరమగు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, కొబ్బరికాయ కొట్టడాలు, కొట్టే స్థలం, చెప్పులు విడిచే స్థలం, భక్తులకు విధిగా తెలియాలని, ప్రసాదం తయారీలో పరిశు భ్రత విధిగా పాటించాలని ఎటువంటి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. సిసి టివిలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. జిల్లా దేవదాయ అధికారి డివివి ప్రసాద్రావు జాతర తేదీలను వివరించారు. ఈ నెల 18న పెద్దమ్మ వారి చాటింపుతో ప్రారంభమై 2024 మార్చి 26 వ తేదీన జరిగే చండి హోమం, మహాన్నదానంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ప్రధానంగా జనవరి 22వ తేదీన తొలేళ్ళ ఉత్సవం, 23న అమ్మవారి సిరిమాను ఉత్సవం, 24న అనుపోత్సవం జరుగుతాయని చెప్పారు. జనవరి 30వ తేదీ మంగళ వారం నుండి మార్చి 26వ తేదీ మంగళ వారం వరకు మారు జాతర పదివారాలుపాటు జరుగుతాయని ఆయన వివరించారు.డీఎస్పీ జి మురళీధర్ మాట్లాడుతూ 4 గురు డీఎస్పీలు,12 మంది ఇన్స్పెక్టర్లు, 38 మంది ఎస్ఐలతో సహా మొత్తం 673 మందిని గత ఏడాది బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా విపత్తు స్పందన అధికారి కె శ్రీనివాస బాబు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారి ఓ ప్రభాకర రావు, ప్రజా రవాణా డిపో మేనేజర్ ఇకెకె దుర్గ, వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి డా ఎం వినోద్, సాలూరు మండల రెవిన్యూ అధికారి ఆర్ బాల మురళి, మక్కువ మండల అభివృద్ధి అధికారి పి దేవకుమార్, శంబర పోలమాంబ దేవాలయాల ఈఓ వివి సూర్య నారాయణ, శంబర పోలమాంబ అమ్మ వారి దేవస్థానం మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, శంబర ఎంపిటిసి తీళ్ళ పోలినాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం రవాణా వాహనాలకు జిపిఎస్ తప్పనిసరి

ఐటీడీఏ పీవో సి. విష్ణు చరణ్

పార్వతీపురం,డిసెంబర్16(మేజర్న్యూస్) రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలకు మిల్లులకు చేరవేసే వాహనాలకు జిపిఎస్ విధానం తప్పనిసరిగా అనుసంధానం చేసి ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శ్రీ విష్ణు చరణ్ తెలిపారు. శనివారం కొమరాడ మండలం గంగయ్య వలస గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎక్కడ నష్టం పోయే విధంగా కాకుండా ప్రభుత్వ నిర్దేశాల ప్రకారం మద్దతు ధర పొంది ఆర్థిక లబ్ధి చేకూరేలా ఆర్ బి కే సిబ్బంది ముందుకు పోవాలని సూచించారు. దాన్యంలో తేమశాతం గోవింద సంచులు రవాణా చార్జీలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించి వ్యవసాయ శాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలని అలాగే ఆర్ బి కే లకు చేరిన ధాన్యం బస్తాలను వెంటవెంటనే అన్లోడ్ చేయాలని మిల్లర్లు కు సకాలంలో పంపించాలని ఆదేశించారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

ఆరోగ్యశ్రీ పరిమితి 25 లక్షలకు పెంపు

జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు

పార్వతీపురం,డిసెంబర్16(మేజర్న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆ దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్ర ప్రజానీకం మరింత అవగాహన పెంచుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకుని ఆరోగ్యవంతమైన జీవితాలను పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు

పెంచుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో డిఆర్ఓ జే వెంకట్రావు తో కలిసి వైద్యాధికారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ లక్ష్యాలు దిశ నిర్దేశాలను ప్రజల్లోకి వెళ్లి మరింత ఎక్కువగా అవగాహన కలిగి లబ్ధి పొందేలా అధికారులు ముందుకు పోవాలని అన్నారు. రాష్ట్రంలో 3257 చికిత్సలకు ఆరోగ్యశ్రీ వర్తింప చేయబడుతుందని, 2285 ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులలో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయని వీటితోపాటు పొరుగు రాష్ట్రాలలో కార్పొరేట్ వైద్యం ఆరోగ్యశ్రీ ద్వారా పొందే వెసెలబాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని అందులో భాగంగా బెంగళూరు చెన్నై హైదరాబాదులలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ విధానం, విలేజ్ హెల్త్ క్లినిక్లు, 108 అంబులెన్సులు, 104 కాల్ సెంటర్ ల ద్వారా వైద్య సేవలు అందుతున్నాయని ఈనెల 18వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు అంశాలను ప్రారంభిస్తారని దాన్ని జిల్లా మండల స్థాయిలో వైద్యాధికారులు ప్రజలకు అవగాహనపరిచి 11 పలువురికి ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి జగన్నాధ రావు, ఆరోగ్యశ్రీ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ కొయ్యానా అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి

పాలకొండ(మేజర్న్యూస్)ఇటీవల సంభవించిన మిచౌంగు తుఫాన్ వలన పంట నష్టపోయిన రైతులక

శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానం

నరసన్నపేట,డిసెంబర్16(మేజర్న్యూస్):అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి దేవస్థానం ఇంద్ర పుష్కరిణీ పునః నిర్మాణ పనులకు శంకస్థాపన సంబంధించి ఈనెల 20వ తేదీన జరగనున్న కార్యక్రమానికి హాజరుకావాలని నరసన్నపేట శాసనసభ్యులు మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ ను

కోరిన అరసవల్లి ఆలయ అధికారులు.

రక్తదానం చేసిన ఎపిటోరియా ఫార్మా ఉద్యోగులు

రణస్థలం,మేజర్ న్యూస్:పైడిభీమవరం పంచాయతీ, రణస్థలం మండలం శ్రీకాకుళం జిల్లా: అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఎపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్-4 ఉద్యోగులు,కార్మికులు సామాజిక సేవా బాధ్యతలో భాగంగా 200 మంది మించి రక్తదానం చేసారు. ఈ సేవా కార్యక్రమం ఎనీఆర్ మెమోరియల్ ట్రస్

- రక్త నిధులు కేంద్రం మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి ఆధ్వర్యం లో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ఎపిటోరియా ఫార్మా అనగా అరబిందో ఫార్మా ఉద్యోగులు మరియు కార్మికులు రక్త దానం కోసం ఉత్సహంతో పాల్గున్నారు.

నిర్వాసితులకు ఇచ్చిన మాట నిలుపుకొన్న జగన్

వైసీపీ టిక్కెట్ ఆశావాహులు,జిల్లా పార్టీ కోశాధికారి లోతుగెడ్డ

కొత్తూరు,డిశంబర్16(మేజర్న్యూస్)అధికారం లోనికి రాకముందు పాద యాత్ర లో వై యస్ జగన్‌వంశధార నిర్వాసితులకిచ్చిన మాటనిలుపుకొన్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డేననివైసీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసి వర ప్రసాదరావు అన్నారు.ముఖ్యమంత్రి పలాస పర్యటన తర్వాత పెండింగులో ఉన్న అదనపుపరిహారం ఎటువంటి అక్రమాలు లేకుం

డా నిర్వాసితుల బ్యాంక్‌ఖాతాల్లోనికి జమచేసిన ఘనత జగన్ దే నని ఆయన అన్నారు.ఈసందర్భంగా మెట్టూరు కూడలిలో జగన్ చిత్రపటానికి నిర్వాసితుల సమక్షంలో పాలాభిషేకం చేశారు. అటువంటి నేతకు నియోజక వర్గంలో పుట్టినరోజు వారోత్సవాలు చేస్తున్నామనినిర్వాసితులు హాజరు కావా లని లోతుగెడ్డ కోరారు.కార్యక్రమంలో చిట్టిబాబు, కోయిలాపు సంజీవరావు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, మాజీ సర్పంచ్ తదితరులు మెట్టూరు బిట్ 1 నిర్వాసితులు పాల్గొన్నారు.

టీడీపీ-జనసేన'తోనే ప్రజాసమస్యల పరిష్కారం

కత్తిరి వెంకటరమణ

నరసన్నపేట,సారవకోట,డిసెంబర్16(మేజర్న్యూస్) టీడీపీ-జనసేనతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని' సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు.సారవకోట మండల బుడితి గ్రామం లో 'బాబుతో షూరిటీ భవిష్యత్కు గ్యారెంటీ' కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి

పడిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. నాటి టిడిపి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మంజూరు చేసి పనులు చరవేగంగా బొంతు లిఫ్ట్ ఇరిగేషన్(రూ.182.00 కోట్లు),గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు(రూ.47.00 కోట్లు) ఈ వైసీపీ ప్రభుత్వం పనులును నత్తనడకగ సాగుతున్నాయిని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న బగ్గు రమణమూర్తి శాసనసభ్యులు ఎన్నికల్లో గెలిపిస్తే టీడీపీ-జనసేన ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. తొలుత గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతో పాటు పెరిగిన నిత్యావసర, విద్యుత్ చార్జీలు, గ్యాస్ ధరల వంటి వివరాలు ప్రజలకు వివరించారు.

అత్యధిక మార్కులు సాధించిన బాలికలకు ఎంపిడిఓ ప్రశంస

సీతంపేట డిసెంబర్ 16(మేజర్న్యూస్)ఇటీవల జరిగిన (ఎస్ ఏ)సంగ్రహనాత్మక మూల్యాంకణం పరీక్ష ల్లో అత్యధిక మార్కులు సాధించిన టెన్త్ బాలికలకు హడ్డుబంగి గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ నోడల్ అధికారిని ఎంపి డిఓ కె గీతాంజలి శనివారం సందర్శించారు.అధిక మార్కులు సాధించిన బాలికలకు ఆమె ప్రశాంశించారు. అలాగే పడవతరగతి బాలికలకు

గణితపాఠాలు బోది %శీ%చారు. ప్రధానోపాధ్యాయరాలు పి ఉమవాణి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్ ఫేర్ మండల స్థాయిలో దోనుబాయ్ మొదటి స్థానం

సీతంపేట,డిసెంబర్ 16(మేజర్న్యూస్)మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఫేర్

కార్యక్రమం లో దోనుబాయ్ ఆశ్రమ హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానం దక్కించు కున్నారని సీతంపేట విద్యాశాఖాధికారి ఎం ఆనందరావు, సీతంపేట బాలురు ఆశ్రమ హైస్కూల్ హెచ్ ఎం టి చెంద్ర రావు లు శనివారం తాలిపారు. వీరితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాలు

శ్రీకాకుళం డిసెంబర్ 16(మేజర్న్యూస్):జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్, శ్రీమతి పిరియా విజయ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్, సమావేశ మందిరము లో మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం గం.6.00 లు వరకు నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ 1 వ ,2వ, 4వ మరియు 7వ స్థాయీ సంఘాల సమావేశాలకు అధ్యక్షత వహిస్తూ వివిధ శాఖల అధికారులు సమర్పించిన నివేదికలను సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశాలలో పిరియా విజయ జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు, శ్రీకాకుళం వారు మాట్లాడుతూ....2వ స్థాయీ సంఘ సమావేశములో గృహ నిర్మాణ శాఖ, సహకార శాఖ, డి సి సి బి, చేనేత,జౌళీ శాఖ , ఖాదీ,గ్రామీణ పరిశ్రమల శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా నీటి యాజమాన్య శాఖ, పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణాభి వృద్ధి శాఖ ల యొక్క జిల్లా అధికారులు సమర్పించిన నివేదికలను సమీక్షిస్తూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. సంబందిత శాఖల అధికారులు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణముగా పని చేసి, పథకాలు అమలు పరచి ప్రభుత్వ ప్రతిష్టను పెంచే విధంగా పని చేయాలని అధికారులకు సూచించి యున్నారు.4వ స్థాయీ సంఘ సమావేశములో విద్యా శాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖ, ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారులు సమర్పించిన నివేదికలను సమీక్షిస్తూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసియున్నారు7వ మరియు 1వ స్థాయీ సంఘ సమావేశములో పంచాయతీ రాజ్ శాఖ, తోటపల్లి బ్యారేజి ప్రాజెక్ట్, ప్రత్యేక పరిశోధనా విభాగం రహదారులు మరియు భవనాలశాఖ, వంశధార ప్రాజెక్ట్ , రవాణా శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా ,పారిశుద్ధ్యం, విద్యుత్ శాఖ నీటి పారుదల శాఖ,తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ డివిజన్ అధికారులు సమర్పించిన

నివేదికలపై సమీక్షస్తూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. గ్రామములలో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టి ప్రజ లకు మంచి నీరు అందించాలని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గంటలకు గౌరవ జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు సిరిపురపు జగన్మోహన రావు అధ్యక్షతన నిర్వ హించిన 6వ స్థాయి సంఘంలో జిల్లా షెడ్యూల్ కులముల సేవా సహకార సంస్థ, సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల సహకార సంస్థ, విభిన్న ప్రతిభవంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, నెడ్ క్యాప్, జిల్లా పౌర సరఫరా శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు సమర్పించిన నివేదికలను సమీక్షిస్తూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసియున్నారు జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీమతి పాలిన శ్రావణి అధ్యక్షతన నిర్వహించిన 3వ స్థాయీ సంఘ సమావేశంలో పశు సంవర్ధక శాఖ, మార్కెటింగ్, వ్యవసాయశాఖ, మత్స్య శాఖ, పట్టుపరిశ్రమల శాఖ, అటవీ శాఖ ఉద్యాన శాఖ చర్చనియాంశాల్లో ముందుగా పశుసంవర్ధక, వ్యవసాయ, మత్స్య, ఉద్యాన, మార్కెటింగ్, అటవీ శాఖల పై జిల్లా అధికారులు సమర్పించిన నివేదికలను సమీక్షిస్తూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసియున్నారు. వీరఘట్టం జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు శ్రీమతి జంపు కన్నతల్లి అధ్యక్షతన నిర్వహించిన 5వ స్థాయీ సంఘ సమావేశంలో మహిళా శిశు అభివృద్ధి, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ చర్చనియాంశాల్లో ముందుగా జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత అధికారి వివరించారు. అలాగే పలు శాఖలు జిల్లా అధికారులు సమర్పించిన నివేదికలను సమీక్షిస్తూ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసియున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయతో పాటు,ఆర్ వెంకట్రామన్, ముఖ్య కార్య నిర్వహణాధికారి, జిల్లా పరిషత్,శ్రీకాకుళంవారు, జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు సిరిపురపు జగన్మోహన రావు, జిల్లా ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు పాలిన శ్రావణి ,వీరఘట్టం జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు జంపు కన్నతల్లి , జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, జిల్లా అధికారులు , జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల నిరసన ప్రదర్శన..

-5వ రోజు సమ్మెలో నోటికి నల్లరిబ్బన్లతో ర్యాలీ

-అంగన్వాడి సెంటర్ తాలాలు బద్దలు కొట్టడం చట్ట వ్యతిరేకం

నరసన్నపేట డిసెంబర్ 16 (మేజర్ న్యూస్)అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా 5 వ రోజుననిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసన్నపేట మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఆందోళన చేసారు.నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన ర్యాలీ చేసిన అనంతరం ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్లు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన మాట తప్పకుండా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తెలంగాణాలో ఇస్తున్న దానికంటే వెయ్యి రూపాయలు అధికంగా ఇస్తానన్న మాట తప్పకుండా అమలు చేయాలని కోరారు. అంగన్వాడీ సెంటర్ల తాళాలు బద్దలు కొట్టటం చట్ట వ్యతిరేక చర్య అని, ఇలాంటి చర్యలకు అధికార్లు ఆదేశాలు ఇస్తే దాని

పర్యవసానాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.అంగన్వాడీ కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేశారు. మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, ప్రమోషన్లలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నరసన్నపేట ప్రాజెక్టు కమిటీ సహాయ కార్యదర్శి శిరీష, అధ్యక్షురాలు డి.సరోజిని, ప్రధాన కార్యదర్శి పట్ట భాగ్యలక్ష్మి లతో పాటు సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు ఆర్. సురేష్ బాబు, పోలాకి మండల కమిటీ కన్వీనర్ కాల నర్సింహులు పాల్గొన్నారు.

సభ్యులు కాని వారిదే హవా...

-మారని తీరు - మళ్ళీ అదే తంతు

-సంతబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశం

-సమయపాలన పాటించిన సభ్యులు అధికారులు

-కోరం కోసం రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభం

-ముఖ్య శాఖల అధికారులు గైర్హాజర్

సంతబొమ్మాళి,డిసెంబర్16(మేజర్న్యూస్):సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తీరు మారలేదు. జరిగిన నాలుగు సమావేశాలు మాదిరిగానే శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం అదే తంతుగా కొనసాగింది. ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.అయితే ఉదయం 10గంటలకు జరగాల్సిన ఈ సమావేశం కోరం సభ్యులు లేక హాజరు లేక రెండు గంటలు ఆలస్యం గా ప్రారంభమైంది.సభ్యులు కాని వారు ఎక్కువ మంది సమావేశంలో పాల్గొనడం విశేషం. అలాగే ముఖ్య సేవకులు అధికారులు ఈ సమావేశానికి రాకపోవడం పరిపాటిగా మారింది. మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అంటే ఎంపీటీసీ లు, అధికారులు నిర్లక్ష్య దోరని ఉన్నారని, కనీసం సమయపాలన కూడా పాటించడంలేదు . అటు సభ్యులు, ఇటు అధికారులు హాజరు కానీ మండల సమావేశం ఎందుకు దండగ అనే భావన సర్వత్రా వినిపించించింది. గత సమావేశాలకు ముఖ్య శాఖలకు సంభందించి మండల స్థాయి అధికారులు గైర్హాజ రు పై చర్యలు కోసం పలుమార్లు సమావేశంలో తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కు పంపిన చర్యలు లేకపోవడం తో అధికారులలో మార్పు రాలేదు. గృహ నిర్మాణ శాఖ మినహా మిగిలిన శాఖల పై మొక్కు బడిగా చర్చ జరిగి ముగిసింది.జగనన్న ఇల్లు మంజూరై ఇల్లు కట్టుకున్న లబ్ధిదారులు బిల్లులు ఇవ్వకుండా

ఇబ్బంది పెడుతున్నారని నౌపడ ఎంపీటీసీ బత్స లు సుధాకర్, మల గాం సర్పంచ్ ప్రతినిధి సూరాడ వెంకటేష్ లు హౌసింగ్ ఏ ఈ నర్సింగరావు నిలదీశారు. సిమెంట్, ఇసుక ఇచ్చి కూడా బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు సూరాడ వానిపేట లో కొమర పద్మ, సంతబొమ్మాళి లో వరుదు చిన్నమ్మి ఇసుక ఇచ్చి స్లాబ్ వరకు కట్టిన ఇంటికి ఎందుకు బిల్లు పెట్టలేదని జే ఈ ని వారు నిలదీశారు. దీనిపై ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, కోపరేట్ వ్ సొసైటీ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు కలుగ చేసుకొని గత సమావేశం లో జగన్నన్న ఇల్లు బిల్లులు పెండింగ్ పై అడుగుతున్న మీలో మార్పు రాలేదని ఇలా అయితే మేము గ్రామాలలో ఎలా తిరిగేదని అన్నారు. జియో టాగ్ లేని స్లాబ్ ఇల్లు ప్రతి మండలం క్యాన్సిల్ చేసిన ఈ మండలం లో 300ఇల్లు ను అలానే ఉంచానని, ప్రభుత్వం నిబంధనలు కు వ్యతిరేకం గా నేను బిల్లలు పెట్టలేనని ఏ ఈ తేల్చి చెప్పారు. పేదోడి కి ఇల్లు ఇల్లు మంజూరైతే మీరు చూసి కూడా బిల్లు లు చెల్లింపుకోసం ఇలా ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సమంజసమని పలువురు సభ్యులు ఏ ఈ ని ప్రశ్నించారు.మీరు ప్రభుత్వ పాలసీ కి వ్యతిరేకం గా పనిచేసి లబ్ధిదారులు కు తిప్పుతున్నారని ఈ బిల్లులు చెల్లించ కుంటే సీతానగరం లో లబ్ధిదారులు తో ధర్నా కు కూర్చుంటానని ఎంపీటీసీ బత్స ల సుధాకర్ హెచ్చరించారు. గత ప్రభుత్వం లో ఓకే ఇంటికి రెండు, మూడు బిల్లులు పెట్టుకుంటే ఇప్పుడు కట్టిన ఇంటికి బిల్లు చెల్లించకుండా లబ్ధిదారులు కు చుక్కలు చూపిస్తున్నారని ఇది మా ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, ఎంపీటీసీ సూరాడ రాజారావులు అన్నారు. అనంతరం నాడు నేడు, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ లపై సాధారణ చర్చ జరిగింది. ఈ సమావేశం చివరిలో జడ్పీటీసీ పాలవసంత రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ నక్క చింతామణి, ఎంపీడీఓ ప్రేమ లీల, డెప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

5వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

పాలకొండ(మేజర్న్యూస్) రాష్ట్ర వ్యాప్త సమ్మె పాలకొండ ప్రాజెక్టు కార్యాలయం వద్ద జరుగుతున్న అంగన్వాడి సమ్మె 5వ రోజు సందర్భంగా ఎర్ర చీరలతోను టెంట్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు.పాలకొండ ప్రాజెక్టు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద 5వ వరోజు సమ్మె సందర్భంగా అంగన్వాడి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ విమ ప్రభ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు జి జెస్సీబాయి బి అమరవేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను సానుకూలంగా స్పందించకపోగా కక్ష సాధింపు చర్యల్లో భాగంగా వలంటీర్లను సచివాలయం సిబ్బందిని మహిళా పోలీస్ లను ఎంపీడీవో సహాయంతో సెంటర్లను తాళాలు పగలగొట్టి తెరిపించడం చాలా అన్యాయమని ఒకవైపు సమస్యలు పరిష్కరించకపోగా ఈ రోజులా కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఇలాంటి సందర్భంలో అంగన్వాడీల పైన నిర్బంధాన్ని ప్రయోగించడం మంచి విధానం కాదని విమర్శించారు సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో అంగన్వాడీ కేంద్రాలను నడిపించాలని చూడటం కూడా అవేకమైన చర్య అని అన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి అపాయం జరిగినా ప్రభుత్వ అధికారులదే బాధ్యతని హెచ్చరించారు. బలవంతంగా అంగన్వాడి కేంద్రాలను తెరిపించిన పక్షంలో సెంటర్లో స్టాకుకు సంబంధించి హెచ్చుతగ్గులకు మరియు రికార్డులకు సంబంధించి భవిష్యత్తులో తమను బాధ్యులుగా చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈరోజు నిరసన దీక్ష శిబిరంలో ఎర్ర చీరలతోను కళ్ళకి నల్ల రెబ్బలు కట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో.. అంగన్వాడి ప్రాజెక్ట్ కమిటీ ప్రతినిధులు దివ్య ఆర్ భవాని నిర్మల రాధా శారద మనీ సీత సిఐటియు మండల కార్యదర్శి కాద రాము వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దూసి దుర్గారావు భవన నిర్మాణ కార్మిక సంఘం ఎం వీర నాయుడు టిడిపి నాయకులు పడాల భూదేవి శిబిరం దగ్గరకు వచ్చి మద్దతు తెలిపారు అభ్యుదయ రైతు నాయకులు కండ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

డిమాండ్లు పరిష్కరించేంతవరకు పోరాటాలు ఉధృతం చేస్తాం

సిఐటియు జిల్లా ఉప కార్యదర్శి బలగ రాధ

సాలూరు, డిసెంబర్ 16, మేజర్ న్యూస్:అంగన్వాడీల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని పార్వతిపురం మన్యం జిల్లా అంగన్వాడీల జిల్లా ఉప కార్యదర్శి బలగా రాధ తెలిపారు. సాలూరు పట్టణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడీలతో కలిసి కళ్లకు గంతలు కట్టుకొని ఎరుపు చిరలతో నిరసన తెలుపుతూ 5వ రోజు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీల జిల్లా ఉప కార్యదర్శి బలగ రాధ, సిఐటియు జిల్లా ఉప కార్యదర్శి ఎన్ వై నాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేపడుతున్న నిరవధిక సమ్మె 5వ రోజుకు

చేరుకుంది. అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్చిలకు పిలుస్తూ అంగన్వాడీల జీతాలు పెంచేది లేదు అని తేల్చి చెప్పడమే కాకుండా, అంగన్వాడీలు గురించి నిన్న రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ అంగన్వాడి జీతాలు పెంచేది లేదని, సమస్యలు కొంతవరకు మాత్రమే పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు ఆని అన్నారు. అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాలు తాళాలు మేము పగలగొట్టమని సచివాలయ సిబ్బందికి చెప్పలేదని, అధికారులు ఎందుకలా చేశారో మాకు తెలియదని ఆయన ప్రెస్ మీట్ లో తెలిపారు ఆని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్రంలో అంగన్వాడీలు ఎంత కష్టపడి పని చేసిన అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, అంగన్వాడీ సమస్యలు తీరేంత వరకు పోరాటాన్ని ఆపేది లేదని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను వివోలతో, సచివాలయ సిబ్బందితో తెరిపించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి కేకులు, బిస్కెట్లు ఇస్తామని ఆశ చూపి ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లీడర్లు వరలక్ష్మి, విజయ, శశికళ, నారాయణమ్మ, గౌరీశ్వరి ,పార్వతి, తిరుపతమ్మ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

17వ సూర్య శ్రీకాకుళం

మై భారత్ పోర్టల్‌లో

యువత అధిక సంఖ్యలో నమోదు కావాలి

ఎన్ వై కె జిల్లా యువజన అధికారి కె.వెంకట్ ఉజ్వల్

శ్రీకాకుళం,డిసెంబర్16(మేజర్న్యూస్):భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సంగటన్ న్యూఢిల్లీవారి ఆదేశాలు మేరకు మైభారత్ .గొవ్ .ఇన్ వెబ్ సైట్ లో 15-29 మధ్య వయస్సు గల యువత తమ పేర్లను నమోదు చేసుకోవాలని శ్రీకాకుళం నెహ్రూ యువకేంద్ర జిల్లా యువజన అధికారి కె.వెంకట్ ఉజ్వల్ తెలిపారు. దీనికి సంబం ధించిన క్యూఆర్ కోడ్ ను శనివారం విడుదల చేశారు. ముందుగా యువత తమ వ్యక్తిగత మొబైల్ నెంబర్ రిజిస్టర్ చేసుకుని ఓటిపి నిర్ధా రణ తర్వాత తమ పేరు, పుట్టిన తేది, రాష్ట్రం, జిల్లా, రూరల్ /అర్బన్ (మున్సిపాలిటీ లో ఉన్నవారు అర్బన్, పంచాయితీలలో ఉన్నవారు రూరల్) , మండల కేంద్రం, పిన్ కోడ్ సమాచారం పొందుపరచి చివరిగా ఎన్ వై కే ఎస్ ను ఎంచుకొని ప్రాథమికంగా నమోదు చేసుకోవాలని సూచిం చారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు,నైపుణ్యాభివృద్ధి, ఇతర సమాచారం నేరుగా యువత తెలుసుకొనేందుకు మై భారత్ పోర్టల్ ను వినియోగించాలని పేర్కొన్నారు.

MY BHARAT YOUTH ON BOARDING

ఎంపీ రామ్మోహన్ జన్మదిన వేడుకల సన్నాహక సమావేశం

శ్రీకాకుళం,డిసెంబర్16(మేజర్న్యూస్):శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు 36వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ సన్నాహక సమావేశాన్ని శ్రీకాకుళం మాజీ శాసన సభ్యురాలు గుండ లక్ష్మీదేవి అధ్యక్షతన ప్రజా సదన్ కార్యాలయంలో నిర్వహించారు.

18వ తేది సోమవారం 8 గంటల నుండి 9 గంటల వరకు వివిధ దేవాలయాల్లో, మసీదుల్లో, చర్చిలలో పూజా కార్యక్రమాలు, అనంతరము రిమ్స్ హాస్పటల్ నందు రోగులకు పళ్ళు పంపిణీ, శ్రీకాకుళం పట్టణంలో గల వివిధ అనాధ శరణాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తున్న ట్లులక్ష్మీదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైకార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సూచించారు.ఈసమావేశంలో తెలుగుదేశం నాయకులు చౌదరి బాబ్జి, బోయిన గోవిందరాజులు,చిట్టి మోహన్,కొర్ర్ప్రతాప్,ముద్దాడ కృష్ణమూర్తి, అరవల రవీంద్ర,పీఎంజే బాబు, మాధవరపు వెంకటేష్, గుండు శంకర్, చిట్టి నాగభూషణ్,కోరాడ హరగోపాల్,జామి భీమ శంకర్, పాండ్రంకి శంకర్, శీర రమణయ్య,మూకలశ్రీను,జివిఆర్ మూర్తి,బడగల వెంకట అప్పారావు, జల్లురాజీవ్, పొట్నూర్ కృష్ణమూర్తి, శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసు నాయుడు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధనకు సహకరించండి

కొత్తూరు,డిశంబర్16(మేజర్న్యూస్) పాఠాశాలలోఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై గోవిందరావు అన్నారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీచైర్మన్ వడమ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో గోవిందరావు అన్నారు.విద్యార్థులు పాఠశాల లో

వెర్చుకొన దానికంటే తమపిల్లలు వ్యవహార శైలి ప్రతి నిత్యం పరిశలించాలని అన్నారు.తల్లిదండ్రులు పరిశీలన లేనప్పుడు పిల్లలులక్ష్యం సాధించలేరని అందువల్ల తమ పిల్లలు పైపరిశీలన ఉండాలని అన్నారు.వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.మధ్యాహ్న భోజనం సక్ర

ఎస్ ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి

గౌరవ అతిథులుగా పాల్గొన్న కాయల వెంకట రెడ్డి

అక్కయ్యపాలెం, మేజర్ న్యూస్:విజయనగరం మేజర్ న్యూస్విజయనగరంలో ఎస్ ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది, అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి గజపతినగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకట రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర మేయర్ డిప్యూటీ మేయర్లు జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది.

24వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన - కె.కె రాజు

అక్కయ్యపాలెం,డిసెంబర్ 16 మేజర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వార్డు 1086124 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు 20లక్షల రూపాయల వ్యయంతో నక్కవానిపాలెం ప్రాంతాల్లో సి.సి రోడ్లు,డ్రైన్లు,కల్వర్టులు మరియు పలు అభివృద్ధి పనులు కోసం శంకుస్థాపన కార్యక్రమం నక్కవానిపాలెం 60ఫీట్ రోడ్ జంక్షన్ వద్ద 24వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ కర్రి మురళీ క్రిష్ణరెడ్డి, 24వార్డు నాయ కులు,సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు,గ్రామ పెద్దలు,సచివాలయం సిబ్బంది,వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు

11 వ వార్డులో రోడ్డు పనులకు శంకుస్థాపన : నగర మేయర్

ఆరిలోవ, డిసెంబర్ 16, మేజర్ న్యూస్ :జీవీఎంసీ 11వ వార్డు బాలాజీ నగర ప్రాంతంలో సీసీ రోడ్లకు వార్డు కార్పొరేటర్, విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి 39 లక్షల జీవీఎంసీ నిధులతో శనివారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి ద్వేయంగా నడుస్తున్నారని, ప్రతి వార్డు అభివృద్ధి దే లక్ష్యంగా చేపడుతున్నామని మేయర్ అన్నారు. ఈ కార్యక్ర మం లో జీవీఎంసీ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గనుల లీజును పునరుద్ధరించాలి : మంత్రి రాజశేఖర్

గాజువాక,డిసెంబర్ 16మేజర్ న్యూస్ : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు సంబంధించిన ఇసుక మాంగనీస్ గనులను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.సారేపల్లి ఇసుక మైన్స్,గర్భం మంగనీస్ మైన్స్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు లీజు పునరుద్ధరణ చేయాలని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించామని, ఈ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని వెంటనే మైన్స్ యొక్క లీజు రెన్యువల్ చేయాలని, ఇసుక మాంగనీసు మన రాష్ట్రంలో లభ్యం అవుతున్నా కూడా లీజు పునరుద్ధరణ చేయకపోవడంతో కోట్లాది రూపాయలు అధిక ధరలు వెచ్చించి బయట నుండి కొనాల్సి రావడం వల్ల కర్మాగారంపై కోట్లాది రూపాయలు భారం పడుతుందని కావున తక్షణమే రెన్యూయల్ చేయాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.శ్రీకాకుళంలో వున్న కింతాడ సాండ్ మైన్స్ ని కేటాయించి అనుమతులు మంజూరు చేయాలని కోరారు.ఉక్కు యాజమాన్యం ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సరిగా తీసుకువెళ్లడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని,ఉక్కు యాజమాన్యం దీనిపై దృష్టిసారించి త్వరితగతిన రాష్ట్రప్రభుత్వంతో సంప్రదింపులు చేపట్టాలని తెలిపారు.జగ్గయ్యపేట లైమ్ స్టోన్ మైన్స్ తెలంగాణలో వున్న మాదారం మైన్స్ కు సంబంధించి గతంలో నిలిపివేస్తే ఇంటక్ విజ్ఞప్తి మేరకు తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు.యాజమాన్యం చేసిన తప్పిదాలను పట్టించుకోకుండా స్టీల్ప్లాంట్ ప్రయోజనాల దృష్ట్యా వెంటనే గర్భం మాంగనీసు, సారిపల్లి సాండ్ మైన్స్ లీజును రెన్యువల్ చేసి కింతాడ సాండ్ మైన్స్ విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రి రాజశేఖర్ విజ్ఞప్తి చేసారు.

నేడుపాతకర్నవానిపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరం

గాజువాక,డిసెంబర్ 16మేజర్ న్యూస్ :గాజువాక పాతకర్నవానిపాలెం రామాలయం ఎదురుగా గల సామాజిక భవనంలో కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో పేదలకు ఉచితంగా మెగా వైద్య శిబిరం ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంబిస్తున్నట్లు నరసింగరావు ఒక తెలిపారు. ఉచితంగా ఇసిజి,బిపి,సుగర్,కేన్సర్ టెస్టు,కంటి,దంత,మరియు వినికిడి పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తామని అన్నారు. ఆపరేషన్ అవసరమైతే అదికూడా ఉచితంగా చేసి మందులు ఇస్తామని అన్నారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని ఇరవై వార్డుల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ ప్రవేశ పెట్టిన ఆయుస్మాన్ భారత్ ఐదు లక్షల రూపాయల ఉచిత వైద్య సదుపాయం కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు.

యువగళం ముగింపు సభకు ప్రజలను అధిక సంఖ్యలో తరలించాలి

పద్మనాభం, డిసెంబర్16,మేజర్ న్యూస్: భోగాపురం మండలం పోలిప్లి వద్ద ఈ నెల 20 వతేదీన జరగనున్న లోకేషబాబు యువగళం ముగింపు సభకు బారీ ఎత్తున ప్రజలను తరలించడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు కోరారు. శనివారం పద్మనాభంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి సుమారు ఐదు వందల మందిని వాహనాలపై సభకు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ యూత్ అధ్యక్షుడు కాళ్ల సత్యనారాయణ, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షరాలు కె.లీలావతి, మండల మహిళా అధ్యక్షరాలు బి.పావని,నాయకులు బుచ్చిపంతులు, శ్రీరామమూర్తి, ఎర్రినాయుడు, అప్పలనాయుడు, గంగరాజు, పైల శ్రీను, గెద్ద ప్రసాదు, సుమంత్ పాల్గొన్నారు.

38వ వార్డు పర్యటనలో "వాసుపల్లి"

సమస్యలు చెప్పండి పరిష్కరిస్తా ... అడగడుగనా హారతులిచ్చి జననీరాజనాలు..

విశాఖపట్నం,డిసెంబర్ 16, మేజర్న్యూస్:ఇటింటా నేనున్నానంటూ... ప్రతి గడపకు వెళ్లి సమస్యలు ఉంటే చెప్పండి అంటూ అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. 38వ వార్డు బుక్క వీధి, చెంగళరావుపేట, కంచర వీధి, కాదాంబరి వారి వీధి, గాంధీ బొమ్మ ప్రాంతాలలో శనివారం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వార్డు పర్యటన చేశారు. మహిళలు ఎక్కడికక్కడ హారతులు పడుతూ మీరువుండగా మాకేంటి సార్ అంటూ.. ఆప్యాయంగా కుటుంబ సభ్యుడిగా వరసలు పెట్టు మరి పిలవడం విశేషం. బుక్క వీధి బీచ్ రోడ్డు జంక్షన్ వద్ద కల్వర్టు సమస్యలు, పెద్ద కాలువ వద్ద జి ప్లస్ వన్ సామాజిక భవనం నిర్మించాలని స్థానికులు వినతిపత్రం అందజేశారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, కాలువల నుండి బయటికి వదిలేసిన తాగునీటి కొళాయి పైపు సమస్యలు, వీధుల్లో పాడైన రోడ్లు వేయించాలని, అయా సమస్యలు ఎమ్మెల్యే కి వారి గోడు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో ప్రజలు సంతోషమే ముఖ్యమని అన్నారు. దానికోసమే ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అని గుర్తు చేశారు. పేద ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పని చేస్తామని తెలిపారు. నేడు పర్యటనలో ప్రజలు వారికి అందిన పథకాలు పై సంతోషం వ్యక్తం చేస్తూ ఘన స్వాగతం పలకడం ఆనందదాయకమన్నారు. వారి కళ్ళల్లో ఆనందం నింపిన జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో వస్తున్న స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు, మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్, స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %డ% జిల్లా సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు, అధిక సంఖ్య లో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రూ.50,000లు అందజేసిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్న్యూస్ కిడ్నీ బాధితురాలికి అండగా...నేనున్నానంటూ చెప్పడమే కాదు తన వద్దకు వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించడంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. 33వ అల్లిపురంలో నివసిస్తున్న లక్ష్మీరాజు 54 సంవత్సరాల ఆమెకు రెండు కిడ్నీలు పాడైపోయాయి. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తన సొంత నిధులతో రూ 50 వేలును అందజేసి ఆ కుటుంబానికి సొంత బిడ్డల అండగా నిలబడ్డారు. ఈ మొత్తాన్ని శనివారం పినాకిల్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న బాధితురాలిని పరామర్శించి కుటుంబ సభ్యులకు అందజేశారు. వార్డు పర్యటనలు, ప్రజా దర్బార్, గడపగడపకు వైసీపీ.. పేరు ఏదైనా వాసుపల్లి నిత్యం ప్రజల సమస్యలపై పర్యటిస్తూ ఇంట్లో సమయం కన్నా ప్రజలతోనే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారు. పేదలకు అండగా ఉంటూ ప్రతి శుక్రవారం బాధితులకు సొంత నిధులతో ఐదు వేల రూపాయలు చొప్పున పదిమందికి ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటుకుంటున్నారు. ఓట్ల కోసం ఎన్నికల సమయాల్లో తిరిగే నేతల మాదిరిగా కాకుండా గెలిచిన మరుసటి రోజు నుంచే మళ్లీ నిత్యం ప్రజల కోసం పనిచేసే మంచి మనసున్న వాసుపల్లి గణేష్ కుమార్ ను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని దక్షిణ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా మాయలో సినిమా విడుదల

విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్న్యూస్:ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్ బ్యానర్ లో నిర్మించిన మాయలో సినిమా విశాఖ, గాజువాకలో డిసెంబర్ 15 నాడు ఘనంగా విడుదలైంది. షాలిని, రాధాకృష్ణ నిర్మాతలుగా, మేఘా మిత్ర పేర్వార్ దర్శకత్వం వహించిన మాయలో సినిమా ప్రజాధారణ పొందింది.నరేష్ అగస్త్య, భావన వాజపండల్ , జ్ఞానేశ్వరి కాంద్రేగుల ప్రధాన పాత్రలు పోషించిన మాయలో సినిమా విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాతలు, పాత్రధారులు పాల్గొని సినిమాని ఆదరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సినిమా విడుదలకు వైజాగ్ కోఆర్డినేటర్లుగా మొల్లి శ్రీనివాస రావు, రవి రాజ్ పట్నాయక్ లు వ్యవహరించారు.

సన్నీ సేవలకు 'డాక్టరేట్'..

ఎమ్మెల్యే వాసుపల్లే నా రోల్ మోడల్

-విద్యార్థి దశ నుంచే సేవ చేయడం అలవర్చుకున్నా, తల్లిదండ్రుల అడుగుజాడల్లో.. -19 ఏళ్లకే వరించిన ప్రభుత్వ ఉద్యోగం

విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్న్యూస్ : విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమారే తన సేవల విస్తృతానికి రోల్ మోడల్ అని ఆ ఎమ్మెల్యే పెర్సనల్ అసిస్టెంట్ (పీఏ) సన్యాసిరావు (సన్నీ) ఆనందం వ్యక్తం చేశారు. సన్నీ సేవలను గుర్తించి హెచ్.ఎస్.సి యూనివర్సిటీ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ కుమార్ చేతుల మీదుగా విశాఖ పౌర గ్రంథాలయంలో శనివారం సాయంత్రం డాక్టర్ రేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సన్నీ మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రులు నేర్పిన గుణం.. తాను నమ్మిన యేసయ్య ఆశీస్సులతో టీచర్ ట్రైనింగ్ నుంచే తనకొచ్చిన ఉపకార వేతనం రూ.1800 తో సేవలు ప్రారంభి0చానన్నారు. మెరిట్ స్టూడెంట్స్ కు ఆర్థిక సహాయాలు, విద్యార్థులకు ట్యూషన్స్ ఉచితంగా చెప్పడం, పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేయడం అలవాటుగా మారింది. చర్చ్ అభివృద్ధి లో సహాయసహకారాలు అందించడం. నాటి నుంచి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పీఏగా పదేళ్లవుతున్నా ఆయన్నే ఆదర్శంగా తీసుకొని సేవలు విస్తృత పరిచానన్నారు. నియోజకవర్గ పర్యటనలో ఎమ్మెల్యేతో వెళ్ళినప్పుడు కనిపి0చిన పేదలకు మార్చా చిన్నమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తాను కూడా సొంత నిధులతో ఆర్థిక సహాయం అందించానన్నారు. తన మతం నేర్పిన సందేశం మేరకు సంపాదించిన దానిలో పది శాతం పేదల్ని ఆదుకునేందుకు ఉపయోగిస్తున్నానని చెప్పారు. నేడు ఈ అవార్డు రావడానికి తన కుటుంబ సభ్యులు ఎంతో ప్రోత్సహించారన్నారు. ప్రదానోత్సవానికి దక్షిణ నియోజకవర్గ వైసీపీ వార్డు నాయకులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్చాలు అందజేసి సాలువాలతో సత్కరించడం పట్ల ఎమ్మెల్యే పీఏ సన్నీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే వాసుపల్లి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్పీ చరణ్‌కు ఘన సత్కారం

విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్న్యూస్:విశాఖ పర్యటనకు విచ్చేసిన ఎస్పీ చరణ్‌కు నగరంలో ఘన సత్కారం అందింది. గానగంధర్వుడు దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తనయుడు ఎస్పీ చరణ్‌కు పౌర గ్రంథాలయంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం ఎస్పీబీ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలందజేసి, దుశ్శాలువతో సన్మానించారు. అద్దంకి శ్రీనివాసరావు (శర్మ ఆప్టికల్స్ వాసు), కబడ్డీ శ్రీనివాస్ (రైల్వే) తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ చరణ్ తన భవిష్యత్తులో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని కోరుకున్నారు. సినీ ఇండస్ట్రీలో అందరి హీరోలకూ చరణ్ పాటలు పడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్పీ బాలు అభిమానులు పూడిపెద్ది సాయికుమార్, పోగెటి వెంకట్, మురళీ, వనమా శ్రీనివాస్, భాగవతుల శంకర్, నీలు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ కళా సంస్కృతులను ప్రదర్శించిన వార్షికోత్సవ సంబరాలు

భీమునిపట్నం, డిసెంబర్ 16, మేజర్ న్యూస్: ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ "కళాకృతి" అంశంతో అద్భుతమైన భారతదేశ సంబరాలు పేరిట 15వ వార్షికోత్సవ వేడుకల పరంపరను ఘనంగా నిర్వహించారు. తొలుత చిన్నారులు భారత దేశ విశిష్ట సంస్కృతి యొక్క ప్రాముఖ్యతను మరియు గొప్పతనాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల మనసులు దోచుకున్నారు. ప్రైమరీ విద్యార్థులు నటించిన మహాభారతం మరియు సెకండరీ విద్యార్థులు నిర్వహించిన దశావతారం కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఈ వేడుకలలో మణిహారంగా నిలిచాయి. విద్యార్థులు భారతదేశ జానపద సంబంధిత అనేక కళారూపాల చిత్రాలతో నిర్వహించిన విజువల్ ఆర్ట్ ఎగ్జిబిషన్ విద్యార్థులలోని సృజనాత్మక కళానైపుణ్యతలకు వేదికగా నిలిచి సందర్శకుల ప్రశంసలకు పాత్రమైనవి. ఈనాటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా.అబ్రహాం వర్గీస్, డైరక్టర్, ఎన్. ఎస్. టి. ఎల్. మరియు మురళి రంభ, ఎస్. పి. %డ% హెచ్. ఓ. బి., సి. బి. ఐ., అవినీతి నిరోధక శాఖ, విశాఖపట్నం వారు భారతీయ సంస్కృతికి సంబంధించిన అనేక సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులు కనపరచిన ప్రతిభను ప్రశంసించారు. జీవితమే అనుభవ నేర్పుతుందని, ప్రతి చిన్న అవకాశాన్ని గొప్పగా ఉపయోగించుకునేలా వారి పాఠశాల అనుభవం ప్రోత్సహించింది అన్నారు. ఈ సందర్భంగా డా. అబ్రహాం మాట్లాడుతూ భారత దేశాన్ని అత్యంత శక్తి వంతంగా రూపొందించాలనే డా.ఏపీజే అబ్దుల్ కలాం కలలను సాకారం చేయవలసినదిగా విద్యార్థులను కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి భారతదేశపు బాధ్యతాయుత పౌరులుగా వెలుగొందాలని శ్రీ మురళి విద్యార్థులను ప్రోత్సహించారు. శైలా భమిడిపాటి, ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ కేవలం ఉన్నత విద్యను అందించటమే కాక విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని మరియు సంస్కృతులు పట్ల మంచి అవగాహన పెంపొందిస్తుందని కళాకృతి ప్రదర్శన ప్రతిబింబించింది అన్నారు. ఈ వేడుకలు ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ సమగ్ర అభివృద్ధికి మరియు నిబద్ధతకు నిదర్శనగా నిలిచాయని పేర్కొన్నారు. దేశ సాంస్కృతిక వారసత్వ సంపదను అభివృద్ధి పరచుట మరియు వేడుకలుగా జరుపుటలో పాఠశాల నిబద్ధతకు నిదర్శనగా ఈ మూడు రోజులు నిర్వహించిన కార్యక్రమాలు పరిపూర్ణతను సాధించాయి. ఆనందోత్సాహాల వాతావరణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో పండుగ వాతావరణాన్ని తలపించాయి.

మారేడుపూడిలో సమస్యల పరిష్కారానికి కృషి.

- వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్

అనకాపల్లి రూరల్, డిసెంబరు 16, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని మారేడుపూడి గ్రామంలో అనకాపల్లి వైసిపి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలు నుంచి అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్, సచివాలయం, హెల్త్ సెంటర్లను పరిశీలించారు. ముఖ్యంగా గ్రామానికి త్రాగునీరు సమస్య పై గ్రామస్తులు దాడి రత్నాకర్ కు వివరించారు. అనంతరం రత్నాకర్ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్వశిక్ష అభియాన్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పెన్‌డౌన్

ఆనందపురం, డిసెంబర్ 16, మేజర్న్యూస్: సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జేఏసీ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం నుండి విధులను బహిష్కరిస్తూ పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారుఆనందపురం మండలంలో 22 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులుగా సేవలు అందిస్తున్నారువీరికి నాలుగు నెలల నుండి వేతనాలు అందించలేదని వారు పేర్కొన్నారురాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు రెగ్యులరైజేషన్, వేతనాల పెంపు, తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 16 నుండి 20 వరకు పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అనంతరండిసెంబర్ 20 నుండి సమ్మెలోకి వెళుతున్నామన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గంగరాజుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు శివాజీ, పాలవలస వెంకట్రావు పద్మ కృష్ణ బి శంకర్ తదితరులు పాల్గొన్నారు

పాఠశాలల్లో విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత నివ్వాల్సిందే

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాఖపట్నం, డిసెంబర్ 16, మేజర్న్యూస్:రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో యాజమాన్యాలు విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత నివ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు మేరకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి సునీత అధ్యక్షత వివిధ యాజమాన్యాల పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులకు "జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టాల్సిన వివిధ భద్రతా ప్రమాణాలు, సైబర్ సెక్యూరిటీ అంశాలు" పై జిల్లా స్థాయి ఒక రోజు వర్క్ షాప్ ను శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతా ప్రమాణాలు పాటించేందుకు ఉపాధ్యాయులు, స్కూల్ యాజమాన్యాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. త్రాగే మంచి నీరు మొదలుకొని మరుగు దొడ్లు, పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులపై అందే ప్రతి ఫిర్యాదును స్వీకరించి సమయస్ఫూర్తితో వారిలో అభద్రతాభావం నెలకొల్పకుండా చూడాల్సిన గురుతర బాధ్యతలపై ఉదాహరణలతో వివరించారు. అలాగే విద్యార్థులు ప్రయాణించే స్కూల్ బస్ డ్రైవర్లు, కండక్టర్లు, స్ప్రుసిస్తున్నట్టు ఫిర్యాదులొస్తే వాటిని స్వీకరించేందుకు ప్రత్యేక ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో సైబర్ సెక్యూరిటీ, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు, వివిధ ప్రమాణాలుతో కూడిన అగ్నిమాపక నిరోధకాలు ఏర్పాటు, స్కూల్ బస్ డ్రైవర్లు, కండక్టర్లు, వాచ్ మెన్లు, నాన్ టీచింగ్ సిబ్బందికి వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని అన్నారు.ఎస్సీఈఆర్టి కో ఆర్డినేటర్ సోమశేఖర్ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ల ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సంక్షేమం, భద్రతా ప్రమాణాల్లో భాగంగా వివిధ రకాల అవగాహన సదస్సులు, సమావేశాలు, సమీక్షలు నిర్వహిస్తూ వారిలో భద్రతా భావాన్ని నింపుతున్నట్టు తెలిపారు.అనంతరం భీమిలి డైట్ కళాశాల సీనియర్ లెక్చరర్ రవి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బాలల రక్షణ, భద్రతా ప్రమాణాలు పెంపు, సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రతినిధి నిహారిక తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.